# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

శుక్రవారం, డిసెంబర్ 8, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


### మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవే..

| | |
|---|---|
| హోం | ఉత్తంకుమార్ రెడ్డి |
| రెవెన్యూ | మల్లు భట్టి విక్రమార్క |
| ఆర్థిక | దుద్దిళ్ల శ్రీధర్‌బాబు |
| పురపాలక | కోమటిరెడ్డి వెంకటరెడ్డి |
| నీటి పారుదల | పొంగులేటి శ్రీనివాసరెడ్డి |
| మహిళా సంక్షేమం | కొండా సురేఖ |
| గిరిజన సంక్షేమం | అనసూయ (సీతక్క) |
| మెడికల్ & హెల్త్ | దామోదర రాజనర్సింహ |
| పౌర సరఫరాలు | జూపల్లి కృష్ణారావు |
| రోడ్లు, భవనాల శాఖ | తుమ్మల నాగేశ్వరరావు |
| బీసీ సంక్షేమం | పొన్నం ప్రభాకర్ గౌడ్ |

## స్పీకర్‌గా గడ్డం ప్రసాద్?

### డిప్యూటీ స్పీకర్‌గా రాజ్‌ఠాకూర్! .. ప్రొటెం స్పీకర్‌గా కేసీఆర్ కాదంటే అక్బరుద్దీన్ ఒవైసీ!

**హైదరాబాద్:** శాసనసభ స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను అధికారపక్షం ప్రతిపాదించే అవకాశాలున్నాయి. ప్రసాద్‌కుమార్ గతంలో మంత్రిగా పనిచేశారు. కేబినెట్ విస్తరణలో రంగారెడ్డికి ప్రాతినిధ్యం దక్కలేదు. దీంతో ఆ జిల్లాకు తగిన గుర్తిం పు ఇవ్వాలని ప్రసాద్‌ను స్పీకర్‌గా ప్రతిపాదించే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది. డిప్యూటీ స్పీకర్‌గా బీసీ వర్గాలకు చెందిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పేరు వినిపి స్తోంది. అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యేలను ప్రొటెం స్పీకర్‌గా నియమించడం ఆనవాయితీ. మాజీ సీఎం కేసీఆర్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిల తర్వాత ఎక్కు వసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వారిలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఉన్నారు.



# మేం మీ సేవకులం



## ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క

### మరో 10 మంది మంత్రులతోనూ ప్రమాణం చేయించిన గవర్నర్ తమిళిసై

### పవిత్ర హృదయంతో అంటూ ప్రమాణం చేసిన పొంగులేటి, సీతక్క..

### ఇంగ్లిష్‌లో దామోదర రాజనర్సింహ.. 28 నిమిషాలు కొనసాగిన కార్యక్రమం

### ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక, కర్ణాటక, హిమాచల్ సీఎంలు, ఏఐసీసీ పెద్దల హాజరు

### ఓపెన్‌టాప్ జీప్‌లో సోనియాతో కలసి మైదానంలోకి వచ్చిన రేవంత్



ఉదయం నుంచి కాంగ్రెస్ అగ్రనేతల రాక, ఆహ్వానాలు.. మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారాలు, సభ.. కొత్త సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం.. అధిష్టానం నేతలకు వీడ్కోలు.. సాయంత్రం సచివాలయం వద్ద హడావుడి.. సీఎం చాంబర్‌లో రేవంత్ బాధ్యతల స్వీకరణ.. తర్వాత కాసేపటికే కొత్త కేబినెట్ తొలి సమావేశం.. రాత్రిదాకా వాడీవేడిగా చర్చలు.. మొత్తంగా రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిరోజు హడావుడిగా కనిపించింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం హైదరాబాద్‌కు వచ్చిన సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గేలకు రేవంత్‌రెడ్డి శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. వారంతా తాజ్‌కృష్ణ హోటల్‌కు వెళ్లగా.. రేవంత్ తన నివాసానికి వెళ్లి, అక్కడి నుంచి కుటుంబంతో కలసి జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. మళ్లీ తాజ్ కృష్ణ హోటల్‌కు చేరుకుని, కాంగ్రెస్ అగ్రనేతలతో కలసి ఎల్బీ స్టేడియానికి వచ్చారు. గవర్నర్ తమిళిసై సీఎంగా రేవంత్‌తో, ఇతర మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారాలు ముగిశాక గవర్నర్, ఏఐసీసీ నేతలు వెళ్లిపోగా.. రేవంత్ ప్రజలను ఉద్దేశించి సీఎంగా తొలి ప్రసంగం చేశారు. తర్వాత మళ్లీ తాజ్ కృష్ణ హోటల్‌కు వెళ్లారు. ఏఐసీసీ పెద్దలతో కలసి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. అనంతరం రేవంత్‌రెడ్డి సచివాలయానికి వచ్చారు. గౌరవ వందనం స్వీకరించి, సచివాలయమంతా కలియతిరిగారు. సీఎం చాంబర్‌లో లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. తర్వాత తొలి కేబినెట్ భేటీ నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల అమలుపై మంత్రివర్గం చర్చించింది. ఇక శనివారం అసెంబ్లీ సమావేశం నిర్వహించి కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.



## అభయహస్తంపై తొలి సంతకం

రెవెన్యూ గ్రామంగా జయశంకర్ ఊరు

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద స్మృతి వనం సుందరీకరణ, అభివృద్ధి కోసం ఎకరం భూమి కేటాయింపు

2లో

దివ్యాంగురాలు రజినికి నియామక పత్రం ఇస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి, సీఎస్ శాంతికుమారి

## రేపటి నుంచే ఆర్టీసీ బస్సుల్లో.. మహిళలకు ఉచిత ప్రయాణం

ఆరోగ్యశ్రీ చికిత్సల పరిమితి రూ.10 లక్షలకు పెంపు

సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన తొలి కేబినెట్ భేటీ

ఆరు గ్యారంటీలలో రెండింటి అమలుకు పచ్చజెండా

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదలకు నిర్ణయం

2014 నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రభుత్వ ఖర్చు, జరిగిన ప్రయోజనాల వివరాలు ప్రజల ముందుకు..



## కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ ఏసీబీకి ఫిర్యాదు

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ఏసీబీ డీజీకి హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏసీబీ డీజీకి గురువారం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పుడు అంచనాలు సృష్టించి రూ.వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజలకు తాగు, సాగు నీళ్లు అందిస్తామని తప్పుడు హామీలతో చేపట్టిన ఈ ప్రాజెక్టు అవినీతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

### ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యేకు ఏకకాలంలో ఆర్టీసీ, ట్రాన్స్‌కో నోటీసులు

## జీవన్‌రెడ్డికి షాక్‌ల మీద షాక్‌లు

**ఆర్మూర్:** అధికారం చేజారగానే బీఆర్ఎస్‌కు చెందిన ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, ట్రాన్స్‌కో అధికారులు ఏకకా లంలో బకాయిల వసూ లుకు చర్యలు ప్రారంభిస్తూ షాక్ ఇచ్చారు. పూర్వా పరాలిలా.. ఆర్మూర్ పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ స్థలాన్ని జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి తాను మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ - మిగతా 2వ పేజీలో



### ప్రజాభవన్ ఎదుటి

## ఇనుప కంచె తొలగింపు

### ప్రజాభవన్‌గా మారిన ప్రగతి భవన్ ఎదుట ఉన్న ఇనుప గ్రిల్స్‌ను తొలగించిన అధికారులు

**హైదరాబాద్:** ప్రజాభవన్‌గా మారిన ప్రగతి భవన్ ఎదుట సుదీర్ఘకాలంగా ఉన్న ఇనుప కంచెను జీహెచ్ఎంసీ అధికారులు గురువారం తొలగిం చారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడా నికి ముందే రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలతో ఈ చర్యలు తీసుకున్నారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ జి.సుధీర్‌బాబు సైతం ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిం చారు. ఒకట్రెండు రోజుల్లో ఆ రోడ్డును పూర్తిస్థాయిలో వాహన చోదకుల కోసం అందుబాటులోకి - మిగతా 2వ పేజీలో

## సీఎం ముఖ్యకార్యదర్శిగా వి.శేషాద్రి

### ఇంటెలిజెన్స్ విభాగాధిపతిగా బి.శివధర్‌రెడ్డి.. సొంత జట్టు కూర్పుపై రేవంత్ దృష్టి

### తొలి విడతగా ఇరువురు అధికారుల నియామకం.. ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి వి. శేషాద్రి, రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం అధిపతిగా బి. శివధర్‌రెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సొంత జట్టు కూర్పుపై దృష్టి సారించిన రేవంత్‌రెడ్డి తన తొలి ఎంపికగా ఇద్దరు సమర్థులైన అధికారులనే నియమించుకున్నారు. ఇద్దరు అధికారులూ ఆయా పదవుల్లో విశేష అనుభవం కలిగి ఉన్నారు. 1999 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన వి.శేషాద్రి సమర్థుడైన అధికారిగా పేరుతెచ్చుకున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆయనకు రెవెన్యూ వ్యవహారాలు, భూ చట్టాలపై పట్టు ఉంది. 2013 ఆగస్టు 22 నుంచి 2020 ఆగస్టు 22 వరకు ప్రధానమంత్రి కార్యాలయంలోని సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)లో డైరెక్టర్, జాయింట్ సెక్రటరీల హోదాల్లో ఆయన డిప్యుటేషన్‌పై పనిచేశారు. 2020 సెప్టెంబర్ నుంచి 2022 మే వరకు నాటి సీఎం కేసీఆర్‌కు ముఖ్యకార్యదర్శిగా వ్యవహరించారు. ఈ సమయంలో భూరికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన ధరణి ప్రాజెక్టు అమలులో కీలకంగా వ్యవహరించారు. 2022 మే నుంచి సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. 2009-12 మధ్య చిత్తూరు, రంగారెడ్డి, విశాఖపట్నం కలెక్టర్‌గా పనిచేశారు. మరో వైపు ఇంటెలిజెన్స్ విభాగం అధిపతిగా నియమితులైన శివధర్‌రెడ్డి ప్రస్తుతం రైల్వే, రోడ్డు భద్రతా విభాగం అదనపు డీజీగా వ్యవహరిస్తున్నారు. 1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శివధర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో ఇంటెలిజెన్స్ విభాగంలో అత్యంత కీలకంగా పనిచేశారు. అంతకుముందు ఆయన ఎస్ఐబీలో డీఐజీగా, నల్లగొండ, నెల్లూరు, గుంటూరులో ఎస్పీగా పలు కీలక పోస్టింగ్‌లలో పనిచేశారు. సమర్థుడైన అధికారిగా పోలీస్‌శాఖలో శివధర్‌రెడ్డికి పేరు ఉంది. ఆయనకు రేవంత్‌రెడ్డి సర్కార్ నిఘా విభాగాధిపతిగా కీలక బాధ్యతలు అప్పగించింది.








# మేం మీ సేవకులం..

**ప్రజల ఆలోచనలు, అభివృద్ధిని మిళితం చేసి సంక్షేమ రాజ్యం**

**ముఖ్యమంత్రిగా తన తొలి ప్రసంగంలో రేవంత్‌రెడ్డి**

**ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాధ్యతగా వినియోగిస్తా..**

**కాంగ్రెస్ తానే సమిధగా మారి తెలంగాణ ఏర్పాటు చేసింది**

**నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇన్నాళ్లూ మౌనంగా భరించారు**

**ప్రగతిభవన్ చుట్టూ ఇనుప కంచెలను పగలగొట్టి ప్రజాభవన్**

**నేడు ఉదయం అక్కడ ప్రజా దర్బార్ నిర్వహిస్తాం**

**ప్రజలెవరైనా వచ్చి తమ ఆలోచనలు, ఆకాంక్షలు పంచుకోవచ్చు**

**విద్యార్థి, నిరుద్యోగ, అమరవీరుల కుటుంబాలకు న్యాయం**

**కాంగ్రెస్ కార్యకర్తల శ్రమను, కష్టాన్ని గుర్తుపెట్టుకుంటానని వ్యాఖ్య**



**హైదరాబాద్:** తాము పాలకులం కాదని, సేవకులమని.. తమ ప్రజా ప్రభుత్వంలో ప్రజలే భాగస్వాములుగా పాలన సాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించా రు. సేవ చేసేందుకు ప్రజలు తమకు ఇచ్చిన అవకా శాన్ని బాధ్యతగా, ఎంతో గౌరవంగా నిర్వర్తిస్తానని చెప్పారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని, తెలంగాణ నలుమూలలా సమాన అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. పోరాటాలు, త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో దశాబ్దకాలంగా ప్రజాస్వామ్యం హత్యకు గురైందని, మానవ హక్కులకు భంగం కలిగిందని ఆరోపించారు. అందుకే ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుండ గానే ప్రగతిభవన్ గడీ చుట్టూ నిర్మించిన ఇనుప కంచెలను బద్దలు కొట్టామని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలను, ఆలోచనలను, అభివృద్ధిని మిళితం చేసి తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామ న్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తర్వా త ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "మిత్రులారా.. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడ్డ రాష్ట్రం కాదు. పోరాటాలతో, త్యాగాల పునా దులపై ఏర్పడింది. ఎన్నో ఆకాంక్షలు, ఎన్నో ఆలోచ నలతో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి తెలంగాణ లోని నాలుగు కోట్ల మంది ప్రజలకు స్వేచ్ఛనివ్వా లని, సామాజిక న్యాయం చేయాలని, ఆసిఫాబాద్ నుంచి అలంపూర్ వరకు, ఖమ్మం నుంచి కొడంగల్ వరకు సమాన అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో సోనియాగాంధీ ఉక్కు సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు చేసింది. కానీ దశాబ్దకాలంగా తెలంగాణలో ప్రజాస్వామ్యం హత్యకు లోనైంది. మానవహక్కులకు భంగం కలిగింది. ఈ ప్రాంతంలో ప్రజలు బాధలు చెప్పుకొందామనుకున్నా.. ప్రభుత్వం నుంచి వినేవారు లేక దశాబ్దకాలంగా మౌనంగా భరించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు తమ ఆలోచనను ఉక్కు సంకల్పంగా మార్చి, ఎన్నికల్లో ఎన్నో త్యాగాలు చేసి, తమ రక్తాన్ని చెమటగా మార్చి, భుజాలు కాయలు కాసేలా కాంగ్రెస్ పార్టీ జెండాను మోశారు.

### తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది

ప్రజల రాజ్యాన్ని, ప్రజల పరిపాలనను అందించ డానికి.. తెలంగాణ రైతాంగం, విద్యార్థి, నిరుద్యోగ యువత, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఇందిరమ్మ రాజ్యం ప్రతిన బూనింది. ఈ ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు ప్రక్రి యతో తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. కొత్త మంత్రివర్గంతో తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుంది. కొత్త ప్రభుత్వంలో నలుమూలలా సమాన అభివృద్ధి జరుగుతుంది. ఇక్కడ ప్రమాణస్వీకారం మొదలైనప్పుడే గడీగా ఏర్పాటు చేసుకున్న ప్రగతిభవన్ చుట్టూ నిర్మించు కున్న ఇనుప కంచెలను బద్దలు కొట్టించాం. ఈ వేది కపై నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మాట ఇస్తున్నా.. నా తెలంగాణ కుటుంబం ఎప్పుడు రావాలను కున్నా నిరభ్యంతరంగా ప్రగతిభవన్‌లోకి ప్రవేశించి తమ ఆలోచనలు, ఆకాంక్షలు, అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంలో మీరు భాగస్వాములు. మీ ఆలోచనలను, ఈ ప్రాంత అభివృద్ధిని మిళితం చేసి సంక్షేమ రాజ్యంగా, అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దే బాధ్యత మీ అభిమాన నేతగా, మీ రేవంతన్నగా నేను తీసుకుంటా. మాట నిలబెట్టుకుంటా.

### కార్యకర్తలకు అండగా ఉంటా..

కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం, సోనియా అండతో, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో, రాహుల్‌గాంధీ సూచనలతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తాం. ఈ ప్రభుత్వం ఏర్పడేందుకు లక్షలాది మంది కార్యకర్తలు ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధమయ్యారే తప్ప మువ్వన్నెల జెండాను విడిచిపెట్టలేదు. మీ కష్టాన్ని, శ్రమను గుర్తు పెట్టుకుంటా. గుండెల నిండా మీరిచ్చిన శక్తిని నింపుకొని ఈ పదేళ్లు కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే బాధ్యత తీసుకుంటా" అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణకు పట్టిన చీడ నుంచి విముక్తి కలిగించిన ప్రజలకు, కాంగ్రెస్ జాతీయ నేతలు, సీఎంలు, రాజకీయ పార్టీల నేతలు, సహచర ఎంపీలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జై కాంగ్రెస్.. జై సోనియమ్మ అంటూ ప్రసంగాన్ని ముగించారు.

### ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్

ప్రగతిభవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలను ఈరోజు బద్దలు కొట్టాం. రేపు (శుక్రవారం) ఉదయం పదిగంటలకు జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్ నిర్వహిస్తాం. తెలంగాణలోని ప్రతి ఒక్కరి హక్కులను కాపాడుతాం. అభివృద్ధి కోసం శాంతిభద్రతల ను కాపాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంతోనే పోటీపడేలా చేస్తాం. పేదలకు, నిస్సహాయుల కు సహాయకారిగా ఉంటాం. నిస్సహాయులెవరూ తమకెవరూ లేరని, తమకే దిక్కూ లేదని అనుకునే పరిస్థితి రానివ్వం. మీ సోదరుడిగా, మీ బిడ్డగా మీ బాధ్యతలను నేను నిర్వహిస్తా. ఈ రోజు నుంచి విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యమ కారులకు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది.




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో గురువారం మధ్యాహ్నం 1:19 గంటలకు ఆయనతో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణం చేయించారు. రేవంత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్ర మార్క, కేబినెట్ మంత్రులుగా ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ధనసరి అన సూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు ప్రమాణం చేశారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, కర్ణాటక, హిమాచల్ సీఎంలు సిద్ధరామయ్య, సుఖ్విందర్‌సింగ్ సుక్కు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**పవిత్ర హృదయంతో అంటూ ఇద్దరు.. ఒకరు ఇంగ్లిష్‌లో..:** సీఎం రేవంత్‌రెడ్డితోపాటు 9 మంది మంత్రులు దైవసాక్షిగా ప్రమాణం చేయగా.. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క మాత్రం పవిత్ర హృదయంతో అంటూ ప్రతిజ్ఞ చేశారు. దామోదర రాజనర్సింహ ఇంగ్లిష్‌లో, మిగతా అందరూ తెలుగులో ప్రమాణం చేశారు. మధ్యాహ్నం 1:04 గంటలకు రేవంత్ ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉన్నా కొంత ఆలస్యమైంది. ట్రాఫిక్ సమస్య కారణంగా గవర్నర్ 1:17 గంటలకు సభా వేదిక వద్దకు వచ్చారు. రేవంత్ వేదిక దిగి వెళ్లి ఆమెకు స్వాగతం పలికారు. ఆ వెంటనే ప్రమాణ స్వీకారాలు మొదలయ్యా యి. 28 నిమిషాల పాటు కొనసాగిన ఈ కార్యక్రమం 1:46 గంటలకు ముగిసింది. తర్వాత గవర్నర్ తమిళిసై, కాంగ్రెస్ అగ్రనేతలు వెళ్లిపోయారు.

**ఓపెన్ టాప్ జీపులో.. కలియదిరిగి..:** సోనియాగాంధీతో కలసి రేవంత్‌రెడ్డి ఓపెన్‌టాప్ జీప్‌లో ఎల్బీ స్టేడియంలోకి వచ్చారు. సోనియా గాంధీ ముందు నిలబడగా.. ఆమెకు కాస్త వెనుకగా రేవంత్ నిలబడి స్టేడియంలో కలియదిరిగారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేస్తూ వేదిక వద్దకు చేరుకున్నారు. తర్వాత రేవంత్ స్వయంగా సోనియాను తోడ్కొని వేదికపైకి వచ్చారు. రాహుల్, ప్రియాంక నడుచుకుంటూ, ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. కార్యక్రమం ముగిశాక సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గేలకు రేవంత్ స్వయంగా వీడ్కోలు పలికారు. తర్వాత మళ్లీ వేదికపైకి వచ్చి ముఖ్యమంత్రిగా తన తొలి ప్రసంగం చేశారు.

**సీతక్క.. హోరెత్తిన స్టేడియం:** మంత్రులందరిలో సీతక్క ప్రమాణ స్వీకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రిగా సీతక్క పేరు ప్రక టించగానే ఎల్బీ స్టేడియం మొత్తం హర్షధ్వానాలతో హోరెత్తింది. ఆ హోరులో సీతక్క ఒక నిమిషం పాటు ఆగిపోవాల్సి వచ్చింది. ఇది చూసి వేదికపై ఉన్న పెద్దలు, నేతలంతా ఆశ్చర్యపోయారు. ప్రమాణం కొనసాగించాలంటూ గవర్నర్ తమిళిసై సైగ చేయడంతో సీతక్క ఆ హోరులోనే ప్రమాణ స్వీకారం కొనసాగించారు.

**అగ్రనేతలతో.. ఒకే వాహనంలో..:** గురువారం ఉదయం రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి బయలుదేరి పెద్దమ్మ గుడికి వెళ్లారు. అక్కడ పూజలు చేసిన తర్వాత తాజ్‌కృష్ణ హోటల్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌గా ఎల్బీ స్టేడియానికి బయలుదేరారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంకలతో కలసి రేవంత్ ఒకే వాహనంలో కూర్చున్నారు. సోనియా సభావేదికపై వచ్చాక రేవంత్‌రెడ్డి మనువరాలిని చూసి ముద్దాడారు.

## 'అభయ హస్తం'పై తొలి సంతకం



**హైదరాబాద్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక రేవంత్‌రెడ్డి 'అభయ హస్తం' ఫైలుపై తొలి సంతకం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6 గ్యారంటీల హామీల అమలును సుగమం చేసేలా దానిని రూపొందించారు. గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు హైదరాబాద్‌కు చెందిన దివ్యాంగురాలు రజనికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తూ నియామక పత్రాలను సీఎస్ శాంతికు మారితో కలసి రేవంత్‌రెడ్డి అందజేశారు.

**మాట నిలబెట్టుకున్న సీఎం..**
హైదరాబాద్ లోని న్యూ బోయిగూడ కమాన్ ప్రాంతానికి చెందిన వెంకట స్వామి కుమార్తె రజని. అక్టోబర్ 17న గాంధీ భవన్‌కు వచ్చిన ఆమె.. తన వైకల్యం వల్ల ఉద్యోగం దొరకడం లేదని, ఆదుకోవాలని రేవంత్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ఆమె వివరాలు తెలుసుకున్న రేవంత్.. అధికారంలోకి రాగానే ఉద్యోగం ఇస్తామని మాటిచ్చారు. గురువారం రేవంత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాక.. రజనిని వేదికపైకి ఆహ్వానించి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఆమెకు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థలో ప్రాజెక్టు మేనేజర్‌గా నెలకు రూ.50వేల వేతనంతో కాంట్రాక్టు ఉద్యోగం ఇచ్చారు. మాటను నిలబెట్టుకున్నారంటూ సీఎం రేవంత్‌కు రజని, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### తెరుచుకున్న సచివాలయం ద్వారాలు

*రాష్ట్ర నూతన సచివాలయం ద్వారాలు గురువారం ప్రజలందరి కోసం తెరుచుకున్నాయి. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక సచివాలయానికి వస్తారని తెలియడంతో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు సచివాలయానికి చేరుకున్నారు. అధికారులు పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలకు పాస్‌లు ఇచ్చి లోపలికి అనుమతించారు. దీంతో సచివాలయం లోపల సందడి కనిపించింది. తొలిసారిగా జర్నలిస్టులను పాస్‌ల అవసరం లేకుండా మీడియా గుర్తింపు కార్డులు చూసి కొత్త సచివాలయంలోకి అనుమతించారు.*

# రేపటి నుంచే ఆర్టీసీ బస్సుల్లో.. మహిళలకు ఉచిత ప్రయాణం

**సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన**

**తొలి కేబినెట్ భేటీలో నిర్ణయం**

**ఆరు గ్యారంటీలలో రెండింటి అమలుకు పచ్చజెండా**

**మిగతా హామీల అమలుపై మంత్రివర్గంలో సుదీర్ఘ చర్చ**



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ప్రధానమైన ఆరు గ్యారంటీలలో రెండింటిని సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం నుంచే (ఈనెల 9) అమల్లోకి తేవాలని కొత్త ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో దీనికి పచ్చజెండా ఊపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ వైద్య చికిత్సల పరిమితిని రూ.10 లక్షలకు పెంచే హామీల అమలుకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షించి, దశలవారీగా పకడ్బందీగా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆలోచనకు వచ్చారు. ఈ భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు.

**ఆరు గ్యారంటీలపై సుదీర్ఘ చర్చ:** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలపై కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్టు మంత్రులు తెలిపారు. ఈ హామీలను దశలవారీగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని తీర్మానించినట్టు వివరించారు. ఆరు గ్యారంటీలతోపాటు ప్రజలకు ఇచ్చిన ఇతర హామీలను ఐదేళ్లలోగా నెరవేర్చడమే తమ ప్రభుత్వ కర్తవ్యమన్నారు. ముందుగా ఈ నెల 9వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఆధార్, రేషన్‌కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని బస్సుల్లో వెళ్లవచ్చని తెలిపారు.

**ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం:** మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా చర్చ జరిగిందని మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. "2014 నుంచి గురువారం (డిసెంబర్ 7వ తేదీ) వరకు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులకు సంబంధించి ఏయే ప్రభుత్వ విభాగాలు ఎంత ఖర్చు చేశాయి? దేని కోసం, ఏం ప్రయోజనాల కోసం ఖర్చు చేశాయి? ఆ ఖర్చులతో ఒనగూరిన ప్రయోజనాలేమిటన్న అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు వివరాలు అందజేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన ఖర్చు, చేకూరిన ప్రయోజనాలు తెలంగాణ ప్రజలందరికీ తెలియజేసేలా అన్ని వివరాలు కావాలని అధికారులను ఆదేశించారు" అని మంత్రులు వివరించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసి, గ్యారంటీల అమలుకు అవసరమైన ఆర్థిక వనరులను సేకరించి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. గ్రూప్–1, 2 పరీక్షల అంశంపైనా కేబినెట్ చర్చించినట్టు వివరించారు.

**నేడు విద్యుత్ అధికారులతో సమావేశం:** రాష్ట్రంలో రైతులకు, పరిశ్రమలకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ అందించాలని మంత్రివర్గం సమావేశంలో తీర్మానించినట్టు మంత్రులు వెల్లడించారు. ఈ క్రమంలో 2014 నుంచి ఇప్పటివరకు విద్యుత్ అంశానికి సంబంధించి చోటు చేసుకున్న తప్పుడు నిర్ణయాలపై చర్చించామని, ఆయా అంశాల్లో అధికారుల వివరణ కోరామని తెలిపారు. శుక్రవారం విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి, అధికారులతో సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్టు వివరించారు. గత పదేళ్లలో విద్యుత్‌కు సంబంధించి అనేక అంశాల్లో తప్పులు జరిగాయని, వాటిని సమీక్షించి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై తగిన నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా అమలుపైనా చర్చించనున్నట్టు వెల్లడించారు.

### 9న కొత్త ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

కొత్త శాసనసభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని 9వ తేదీన చేపట్టాలని కేబినెట్ భేటీలో నిర్ణయించినట్టు మంత్రులు తెలిపారు. ఇందుకోసం అసెంబ్లీలో సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా ఎన్నుకోవడం జరుగుతుందని.. తర్వాత స్పీకర్ ఎన్నిక, గవర్నర్ ప్రసంగం తదితర కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. పూర్తి స్థాయి కేబినెట్ కూర్పుపై సీఎం, పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటాయని తెలిపారు.

### రెవెన్యూ గ్రామంగా జయశంకర్ ఊరు

వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి గురువారం ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రస్తుతం అక్కంపేట గ్రామం పెద్దాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉంది. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామం–బిలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద స్మృతి వనం సుందరీకరణ, అభివృద్ధి కోసం ఎకరం భూమి కేటాయిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనులను వెంటనే చేపట్టాలని ఆదిలాబాద్ కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు.

## ఇనుప కంచె తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురానున్నారు.

**కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో మొదలు..:** బేగంపేటలోని గ్రీన్‌లాండ్స్ చౌరస్తా సమీపంలో చాలా ఏళ్లుగా ముఖ్యమంత్రి నివాసం, క్యాంప్ ఆఫీస్ కొనసాగుతున్నాయి. వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో అక్కడ ముఖ్యమంత్రి నివాసం నిర్మితమైంది. ఆయన అందులో బస చేసినప్పుడు రహదారిపై ఎలాంటి అడ్డంకులు ఉండేవి కాదు. కేవలం సీఎం నివాసంలోకి ప్రవేశించ డానికే అనుమతులు అవసరమయ్యేవి. అయితే నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బ్యాధ్యతలు తీసుకున్నాక అప్పటి ప్రత్యేక పరిస్థితుల నేపథ్యం లో తొలిసారిగా ఆ రహదారిలో బారికేడ్లు వెలిశాయి. తొలినాళ్లలో తాత్కాలి కంగా 8 అడుగుల ఎత్తున వాటిని ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో ప్రగతి భవన్ నిర్మించిన తర్వాత రోడ్డుపైకి ఇనుప గ్రిల్స్ వచ్చాయి. వాటి ప్రభావం తో బేగంపేట మార్గంలో పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడేవి.

## జీవన్‌రెడ్డికి షాక్‌ల మీద షాక్‌లు

(మొదటి పేజీ తరువాయి)



ప్రైవేట్ లిమిటెడ్ పేరిట లీజ్‌కు తీసుకుని మాల్ అండ్ మల్టిప్లెక్స్ పేరిట 5 అంతస్తుల భారీ షాపింగ్ మాల్ నిర్మించారు. గతేడాది దసరా రోజున ప్రారంభించిన ఈ మాల్‌లో రిలయన్స్ స్మార్ట్, ట్రెండ్స్, ఎలక్ట్రానిక్స్, కేఎఫ్‌సీ, పీవీఆర్ సినిమా హాళ్లకు అద్దెకు ఇచ్చారు. మొన్నటి వరకు జీవన్‌రెడ్డి అధికార పార్టీ ఎమ్మెల్యే కావడంతో ఈ మాల్ అద్దె బకాయిలు వసూలు చేయడంలో ఆర్టీసీ, ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యం వహించారు. దీంతో విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ .. ఆర్టీసీకి చెల్లించాల్సిన అద్దె 7 కోట్ల 23 లక్షల 71 వేల 807 రూపాయలు, విద్యుత్‌కు సంబంధించి ట్రాన్స్‌కోకు 2 కోట్ల 57 లక్షల 20 వేల 2 రూపాయలు బకాయిలుగా పేరుకుపోయాయి. ఇప్పుడు రాష్ట్రంలో, నియోజకవర్గంలో అధికార మార్పు జరగగానే ఆర్టీసీ, ట్రాన్స్‌కో అధికారులు ఈ బకాయిల వసూళ్లకు నడుం బిగించారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించిన నవీన్

జూబ్లీహిల్స్ డిసెంబర్ 7 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏ రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన సందర్భంగా గురువారం ఆయన్ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్ నవీన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా నాయకులు పనిచేయాలని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

# తొలి ఉద్యోగ నియామకాన్ని అందుకున్న రజనీ

### హర్షం వ్యక్తం చేసిన గంగపుత్ర చైతన్య సమితి..



సికింద్రాబాద్, డిసెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్టోబర్ 17 న హైదరాబాద్ బోయిగూడకు చెందిన నిరుద్యోగ యువతి దివ్యాంగురాలు తుమ్మురు రజనీ గంగపుత్ర ఎన్ని విధాలుగా ప్రయత్నించినా ఉద్యోగం రాలేదని రేవంత్ రెడ్డి వద్ద గోడు వినిపించిన విషయం తెలిసిందే.. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి తొలి ఉద్యోగ నియామక పత్రాన్ని రజనీకి ఇవ్వడం పట్ల గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళి పల్లి శంకర్ గంగపుత్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం శంకర్ తన కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. తుమ్మరి రజినీ దివ్యాంగురాలుగా ఎన్నో బాధలు కష్టాలు పడుతున్నానని తన బాధను రేవంత్ రెడ్డికి వినిపించారని తెలిపారు. చలించిన నాటి కాంగ్రెస్ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. మాట ప్రకారం అత్యంత చరిత్రాత్మక ఘట్టమైన ముఖ్యమంత్రి పదవీ స్వీకరణ వేదిక మీద అతిథుల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి హోదాలో మొదటి సంతకం ద్వారా ఉద్యోగం ఇచ్చి మాట మీద నిలబడ్డారని పేర్కొన్నారు. అందుకు గంగపుత్రుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### ప్రగతి భవన్ పేరు మార్పు

## చారిత్రాత్మక నిర్ణయం

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**



సికింద్రాబాద్, డిసెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి వెనువెంటనే ప్రగతి భవన్ ను జ్యోతిబాపూలే భవనంగా మార్చడం చారిత్రాత్మక నిర్ణయని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి పేర్కొన్నారు జ్యోతిబాపూలే భవనానికి రావడానికి ప్రజలు ఇబ్బంది పడద్దని భారీకేట్లును తొలగించి ప్రజా దర్బార్ నిర్వహిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. గురువారం సైనిక్ పూరి లోని జేఏసీ కేంద్ర కార్యాలయంలో జేఏసీ నాయకుల సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిలబడి పనిచేసే వ్యక్తిత్వం రేవంత్ రెడ్డిలో ఉందని కొనియాడారు. జ్యోతిబాపూలే భవనంగా మార్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ కుల సంఘాల జేఏసీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బీఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలుగా పల్లా విజయరెడ్డి

**నియామకపు పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా పల్లా విజయరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియామకపు పత్రాన్ని మహిళా అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి నాయుడుతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అందజేశారు. అనంతరం నూతనంగా ఉపాధ్యక్షురాలిగా నియమితులైన విజయరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకాన్ని ఉంచి ఉపాధ్యక్ష పదవిని అప్పగించినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా నిర్వహించిన వార్షిక క్రీడా దినం




కంటోన్మెంట్, డిసెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం బొల్లారం లోని కేంద్రీయ విద్యాలయం లో వార్షిక క్రీడా దినం 2023 ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒలంపిక్ ఎలాస్య యన్ ఎడ్వర్డ హాకీ ఒలంపియన్ పాల్గొన్నారు ఇందులో మార్చి ఫస్ట్ 100 మీటర్ల రేస్లు యోగ ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి వీణ, ఏ రోటే ఘన స్వాగతం పలికారు అనంతరం స్కూల్ పి ఈ టి శ్రీ ముత్తయ్య రెడ్డి వార్షిక క్రీడా నివేదికను చదివారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి కొండ సురేఖకు, మచ్చ వరలక్ష్మి శుభాకాంక్షలు



మేడిపల్లి, డిసెంబర్ 7 (వాయిస్ టుడే) : హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో జరిగిన తెలంగాణ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వరంగల్ జిల్లా పులిబిడ్డ,పద్మశాలి ముద్దుబిడ్డ కొండ సురేఖను గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ నిరంతరం ప్రజాక్షేమం కోసం పాటుపడుతూ,సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కొండ సురేఖ రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని,తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సీతక్కకు, ఇతర మంత్రులకు గెలిచిన ఎమ్మెల్యేలు అందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా

# కొండ సురేఖ ప్రమాణ స్వీకారం

### జిల్లా నుండి తరలి వెళ్లిన అభిమానులు పార్టీ నాయకులు

వరంగల్.7 డిసెంబర్ వాయిస్ టుడే ప్రతినిధి :గత నవంబర్ 30న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించింది. వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం లో మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ గణ విజయం సాధించింది. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ లో మూడవ ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా తనతో పాటు 11 మంది

ఏమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు వారికి పలు ముఖ్యమైన శాఖలు కేటాయించరు వారిలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లో విజయం సాధించిన మాజీ మంత్రి కొండా సురేఖ ప్రమాణస్వీకారం చేశారు ఆమెకు స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ ను కేటాయించారు. ఆమె గతం లో వై ఎస్ ఆర్ ప్రభుత్వం లో ఇదే పదవి నీ సమర్ధ వంతంగా నిర్వహించడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా నుండి ఆమె అభిమానులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

కార్యక్రమం లో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున కార్గే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తోపాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ తోపాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సర్దార్ జోగేందర్ సింగ్ ముల్తాని శుభాకాంక్షలు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 7 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గత 15 సంవత్సరాలుగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు తమను హేళనగా చూసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సిక్కు సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రికి, కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు

**పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి**

హైదరాబాద్: డిసెంబర్7 (వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రజా ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకావడం అభినందనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులకు. ..ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ శుభాకాంక్షలు తెలియజేసింది. గురువారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు శాసం రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి ఏనుగుల వీరాంజనేయులు, ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి మానవ మనుగడకు అత్యంత ప్రమాదకరంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తక్షణమే పూర్తిగా ఆపేలా తక్షణమే పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన తన ప్రకటనలో కోరారు. దాంతోపాటు ప్లాస్టిక్ సంచులకు ప్రతిగా బయో డీగ్రేడ బుల్ సింగల్ యూస్ సంచులు అందుబాటులో తెచ్చేలా బలమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

- తెలంగాణ హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజే కెసిఆర్ పై ఫిర్యాదు



సికింద్రాబాద్, డిసెంబర్ 07(వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన రోజే మాజీ సీఎం కేసీఆర్కు షాక్ తగిలింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణ హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పోలవరం కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టు పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లో భారీగా ఆర్థిక అవతవకలు జరిగాయని, నకిలీ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్ల ప్రజాధనం దోపిడీకి గురైందని ఆరోపించారు. తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే నిర్ణయం జరిగిందన్నారు.

మొత్తం ప్రాజెక్టు పనులు 7 లింకుల కింద 228 ప్యాకేజీలు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అయితే పనులు జరుగు తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రులుగా హరీష్ రావు, కేటీఆర్, ఎంపీగా కవిత ఎన్నికయ్యా రని..

ఆ తర్వాత వీరంతా ప్రాజెక్టు అలైన్మెంట్లు, డిజైన్లు మార్చి వేసి కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిని, అంచనాలను పెంచారని ఆరోపించారు. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకోవాలని ప్రణాళిక రచించారని దీనిపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా, అన్నారం బ్యారేజీ వద్ద లీకులు కనిపించాయి. ఈ నేపథ్యంలో కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజే ఏసీబీకి ఈ ఫిర్యాదు రావడంతో ఎటువంటి చర్యలు ఉండబోతున్నా యనేది ఉత్కంఠగా మారింది.

## హైదరాబాదులో కవితను కలసిన కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 7. సిద్దిపేట జిల్లా దుబ్బాక తాజా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు హైదరాబాదులోని ఆమె నివాసంలోనే గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుభాకాంక్షలు తెలిపారు దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవడం హర్షించదగ్గ విషయమని ఆమె అభిప్రాయపడ్డారు కొత్త ప్రభాకర్ రెడ్డి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి రణం శ్రీనివాస్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు

### మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ ఇస్లావత్ నవ్య

మేడిపల్లి, డిసెంబర్ 7 (వాయిస్ టుడే) : పిర్జాదిగూడ లో సీజనల్ వ్యాధుల పట్ల దోమల నివారణ గురించి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలో దోమల నివారణకు చేపడుతున్న ఎలక్ట్రానిక్ స్ప్రే దోమల మందు పిచికారిని మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నవ్య తో కలిసి పరిశీలించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 8 డిసెంబరు, 2023



## స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా కొండ సురేఖ ప్రమాణ స్వీకారం...

### జిల్లా నుండి తరలి వెళ్లిన అభిమానులు పార్టీ నాయకులు

వరంగల్.7 డిసెంబర్(వాయిస్ టుడే ప్రతినిధి) గత నవంబర్ 30న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించింది. వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం లో మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ గణ విజయం సాధించింది. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ లో మూడవ ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా తనతో పాటు 11 మంది ఏమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు వారికి పలు ముఖ్యమైన శాఖలు కేటాయించరు వారిలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లో విజయం సాధించిన మాజీ మంత్రి కొండా సురేఖ ప్రమాణస్వీకారం చేశారు ఆమెకు స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ ను కేటాయించారు. ఆమె గతం లో వై ఎస్ ఆర్ ప్రభుత్వం లో ఇదే పదవి నీ సమర్ధ వంతంగా నిర్వహించడం జరిగింది ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా నుండి ఆమె అభిమానులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమం లో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున కార్గే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తోపాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ తోపాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్నారు.



## హన్మకొండలో పెట్రోల్ సీసాతో మహిళలు.. ఉద్రిక్తత!

హనుమకొండ డిసెంబర్ 7( వాయిస్ టు డే ప్రతినిధి) హన్మకొండ జిల్లా హంటర్ రోడ్డులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గత కొన్ని రోజులుగా బండ కొడుతూ జీవనం సాగిస్తున్న వడ్డెర కులానికి చెందిన 3 కుటుంబాలు ప్రభుత్వ భూమిలో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. అయితే దీనికి సంబంధించి సమాచారం అందడంతో అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా నివాసం ఎలా ఏర్పాటు చేసుకుంటారని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, సిబ్బంది వారి ఇల్లు కూల్చివేయగా వారు పెట్రోల్తో ఆందోళనకు దిగారు.



## ది ఓం సార్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ గొప్ప ప్రారంభోత్సవం

పాలకుర్తి, డిసెంబర్ 7(వాయిస్ ట్రుడే): పాలకుర్తి మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన స్త్రీల ప్రముఖ సీనియర్ వైద్య నిపుణురాలు డాక్టర్ అవిరినేని అపర్ణ నూతనంగా ఏర్పాటు చేసిన ఓంసార్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ని ముఖ్య అతిధులు గా విచ్చేసి ప్రారంభోత్సవం చేసిన డాక్టర్ పర్చ కోదండ రామారావు, తిరుమల మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, డాక్టర్ పర్చ అంజనీ దేవి కళ్యాణి హాస్పిటల్ ఎండి,పాలకుర్తి మండల ఎస్.ఐ తాళ్ల. శ్రీకాంత్, సర్పంచ్ వీరమనేని. యకాంతా రావు, పాల్గొన్నారు.

## కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే అరూరి సమావేశం

వరంగల్ 7 డిసెంబర్(వాయిస్ టుడే ప్రతినీది) వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం నాడు హన్మకొండ హంటర్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అరూరి రమేష్ మాట్లాడుతూ డివిజన్ల అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అయన సూచించారు. పార్టీ బలోపేతనికి కృషి చేస్తూ నాయకులు కార్యకర్తలకు అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర రావు,జక్కుల రజిత - శ్రీనివాస్, సిరంగి సునీల్,ఆవాల రాధిక రెడ్డి, జన్ను శిభా రాణి - అనిల్, గుగులోత్ దివ్య రాణి - రాజు నాయక్, మునిగల సరోజన - కరుణాకర్, గుగులోత్ రవి నాయక్,ఈదురు అరుణ - విక్టర్, తూర్పటి సులోచన -సారయ్య, రైతు బందు కో ఆర్డినేటర్ కంకణల సంపత్ రెడ్డి, మార్కెట్ డైరక్టర్ గనిపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ నాయకత్వంలో దేశానికి శ్రీరామరక్ష

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రాంచందర రావు



తొర్రూర్, డిసెంబర్ 07(వాయిస్ టుడే): ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశానికి శ్రీరామరక్ష ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ముద్దిరాజు రామచందర్ రావు అన్నారు.గురువారం తొర్రూరు పట్టణంలోని 3,4, వార్డులకు చెందిన తూర్పాటి శివ,తూర్పాటి సునిల్,తూర్పాటి రమేష్,తూర్పాటి చిరంజీవి,తూర్పాటి సంజయ్, సిరిపాటి అనిల్, పత్తి పవన్, బోడపర్తి పాండు,తూర్పాటి విజయ్, అల్లం షారుప్,ఛార్ల విజయ్ లతో పాటుగా 100మంది యువకులు హిందుత్వ భావజాలం, ప్రదాని నరేంద్ర మోడీ సుపరిపాలన పట్ల ఆకర్షితులై బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు.జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావు,బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డిలు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో అహర్నిశలు కృషి చేస్తున్న ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ధేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉంటుందని,పేదల కష్టాలు స్వయంగా అనుభవించిన వ్యక్తిగా తన లాంటి ఇబ్బందులు మరెవ్వరూ పడకుండా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మోడీ పేదల పక్షపాతిగా మారిపోయాడని తెలిపారు.రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ సుపరిపాలన పట్ల ఆకర్షితులై బీజేపీ లో యువకులు చేరడం అభినందనీయమన్నారు. తెలంగాణలో ప్రతీ గ్రామంలో యువత మోడీ నాయకత్వం పై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.బీజేపి పోరాటంతోనే తెలంగాణలో కేసిఆర్ కుటుంబ పాలన,నియంత పాలన అంతం అయిందని,పాలకుర్తి ప్రజలకు విముక్తి లభించిందని తెలిపారు.భాధ్యత కలిగిన ప్రతిపక్షం గా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్,కాగు నవీన్, నూకల నవీన్, శ్రీనాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి మంత్రి పదవి రావడం హర్షనీయం

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 7: హుస్నాబాద్ నియోజవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కి తొలిసారిగా మంత్రి పదవి రావడం హర్షనీయమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ అధిష్టానం మంత్రిగా బాధ్యతలు అప్పగించారని, దానిని పొన్నం సమర్థవంతంగా నిర్వర్తించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూముల సదానందం, పొందూరు ఎల్లయ్య, తాళ్లపల్లి ఐలయ్య, ఆకులూరి వెంకటరాజం, సుంచు రమేష్, గడిపే ప్రసాద్, జాల రవి, జగన్, అంజన్న ఉన్నారు.



## మంత్రిగా ప్రమాణం చేసిన పొన్నం.. ములుకనూరులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 7: హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మంత్రివర్గంలో తీసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా నాయకులు గజ్జెల రమేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా మంత్రి పదవి లభించిందని, ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నంకు బిసి సంక్షేమ శాఖ కేటాయించారని సంతోషం వ్యక్తం చేసారు. మంత్రి హెూదాలో ఉన్న పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల అధ్యక్షులు చిదురాల స్వరూప, నాయకులు మాచర్ల సదానందం, బొల్లంపల్లి రాజు, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, పచ్చునూరి కరుణాకర్, డబ్బా శంకర్, తాళ్లపల్లి సదానందం, ప్రభాకర్, దండ పెల్లి కమలాకర్,మ్యాక స్వామి, అంబాల రాజు, మాడుగుల చింటూ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 2024 జాతర సందర్భంగా నిర్వహించిన టెండర్‌కు బహిరంగవేలము



భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 7: గుమ్మడికాయ లు కొరమీసాలు ఆమ్ముకొను హక్కు అనగం వెంకటేశ్వర్లు గుడిశాల 720000/- లకు, కొబ్బరి చిప్పలు సేకరణ హక్కు జోడుమంతల రమేష్ కొత్తకొండ 103500/- తలనీలాలు సేకరించుకొని హక్కు కొలిపాక కొమరయ్య కొత్తకొండ 15000/- , బియ్యం బట్టలు చీరలు ఎండు కొబ్బరి ముక్కలు సేకరించుకుని హక్కు సాయి కొత్తకొండ 1,67,000/- రూ. లకు హెచ్చుపాట పాడి టెండర్లు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు అమ్ముకోను హక్కు పూట్నాలు ప్యాలలు అమ్ముకోను హక్కు మరియు పార్కింగ్ నడుపు కొను హక్కు బహిరంగ వేలములకు పాట దారులు రానందున తిరిగి 15.12.2023 రోజునకు వాయిదా వేయడమైనది.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ క్రీడాకారులు



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 7: మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 8, 9 ,10 తేదీల్లో జరుగే రాష్ట్రస్థాయి అండర్ 17 ఫుట్ బాల్ బాల బాలికల పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టులో సిరిసిల్ల జిల్లా జడ్.పి.హెచ్.ఎస్ వెంకటాపూర్ పాఠశాలకు చెందిన ఎం రోషిని, వంశిక బాలుర విభాగంలో ఎం జశ్వంత్ ,పి ప్రణయ్, ఎస్ జశ్వంత్ ఎంపికైనట్లు పాఠశాల పిడి దుంపటి రవికుమార్ తెలిపారు. ఈ క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్యం, ఎస్ఎంసి చైర్మన్ బోయిని కనకయ్య, ఉపాధ్యాయ బృందం ఎస్ఎంసి మెంబర్స్ ,గ్రామ సర్పంచ్ కోలా అంజవ్వ నరసయ్య, ఎంపిటిసి , ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు అభినందించారు.



## ఆరు గ్యారెంటీ లను ప్రభుత్వం అమలు చేయాలి

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు నివాసంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి,పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్కంపేటను రెవెన్యూ విలేజ్ చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు: జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

పరకాల(వాయిస్ టుడే) హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామని రెవెన్యూ విలేజ్ గా చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. అక్కంపేటను రెవెన్యూ విలేజ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రత్యేకంగా గ్రామసభ నిర్వహించారు .ఈ గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ఈరోజే దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు అక్కంపెట్ గ్రామస్తులు చాలా కాలంగా తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేయాలని డిమాండ్ చేస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జీ అన్నారు. రెవెన్యూ విలేజ్ ఏర్పాటు చేయాలని ప్రవేశపెట్టిన తీర్మానానికి గ్రామస్తులు చేతులు ఎత్తి ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంకతాల్లా విజయ ఎంపీటీసీ పోగల ఇంద్ర, పరకాల ఆర్డీవో శ్రీనివాస్ తహసిల్దార్ సురేష్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఎంపీఓ చేతన్ రెడ్డి ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయంలో మీడియా పాయింట్ ఏర్పాటుపై జర్నలిస్టుల ప్రశంస

## జర్నలిస్టులు హక్కులు సంరక్షించాలంటు విజ్ఞప్తి

## ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ మీట్



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్: పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు

నూతనం ప్రభుత్వం రాష్ట్ర సచివాలయంలో మీడియా పాయింట్ ఏర్పాటు చేసి సామాన్యులకు సైతం అనుమతి కల్పించడం, మరియు ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతరావు పూలే గా పేరు మార్చి ప్రజాదర్బార్ నిర్వహిస్తానని ప్రకటించడం పట్ల ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అభినందనలు తెలిపింది. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిచే మీడియా పత్రికా మాధ్యమాలు గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక నియంతృత్వానికి లోనయ్యాయి.కనీసం ప్రభుత్వపరంగా వచ్చే ప్రకటనలు కూడా నోచుకోలేని సందర్భాలు అనేకం చూసాం. పేపర్లకు ప్రకటనలు ఇవ్వకుండా ఆర్థికంగా దెబ్బతిసే ప్రయత్నం జరిగింది. రేవంత్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు అయ్యే ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధా కనబరిచి ప్రభుత్వ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కేటాయించాలని, చిన్న పేపర్లు పెద్ద పేపర్లను వివక్ష చూపకుండా ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలని, జర్నలిస్టుల సంరక్షణ కోసం రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల అక్రమంగా పెట్టిన కేసుల పరిశీలనకు హైకోర్టు జడ్జి బృందంతో విచారణ జరిపించి జర్నలిస్టులు బలి కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కడ కుంట్ల జగదీశ్వర్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు కళ్ళెం శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట సాయికుమార్,మండల అధ్యక్షులు ఇమ్మడి విజయ్,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,దుగ్యాల రమపతి రావు,శంకర్ ఎండీ షాకిర్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7 (వాయిస్ టుడే) నాంపల్లి నియోజకవర్గం నుండి దివ్యాంగురాలు అయిన రజనీకి ఉద్యోగం ఇచ్చినందుకు విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూతన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ వికలాంగుల సేవాసమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 6 గ్యారెంటీ ల పై సంతకంతో పాటు నాంపల్లి నియోజకవర్గం నుండి దివ్యాంగురాలైన రజిని కి ప్రమణ స్వీకారం రోజు ఉద్యోగం ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేస్తున్న మన్నారు. రాబోయే రోజుల్లో దివ్యాంగులందరికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అధికారంలో ఉన్నందుకు రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ దివ్యాంగుల సమాజం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నూతన ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, సబ్ డైరెక్టర్ గాడి నర్సింలు పాల్గొన్నారు.



## రామయ్య చూడయ్య......!

### గత ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే పూడుస్తారా...?

ముధోల్ నియోజకవర్గ ఆర్సి ఇంచార్జ్ వాయిస్ టుడే ప్రతినిధి: ముధోల్ నియోజకవర్గం భైంసా పట్టణంలో ఆంధ్ర బ్యాంక్ సమీప నుండి ఆటోనగర్ బైపాస్ వరకు అతుకులతో కూడిన రోడ్డు అధ్వానంగా తయారై రోజువారి ప్రయాణించే ప్రయాణికులకు నరకాన్ని తలపిస్తుంది గత ప్రభుత్వ వైఫల్యంతో ఇప్పటివరకు ఎలాంటి చర్యలకు దిగకపోవడంతో విసుగు చెందిన స్థానిక జనాలు ప్రభుత్వం పై వ్యతిరేకతను చూపి గత ఎన్నికల్లో గెద్దె దించిన విషయం విదంతమే. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ పై పట్టణవాసులు ఆశలు పెట్టుకొని ఇప్పటికైనా చర్యలు పూనుకొని రోడ్డు బాగు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తారని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ఎన్నోసార్లు మాజీ శాసనసభ్యుడు విట్టల్ రెడ్డికి విన్నవించినప్పటికీ పెడచెవిన పెట్టడం తో అక్కడి నుండి ప్రయాణించే ప్రయాణికులకు నరకాన్ని తలపించింది. వర్షం వస్తే చాలు గుంతలో నీటితో బురద మయమై రాకపోకలకు తీవ్ర అంతరాయాన్ని కలిగించాయి ఇప్పటికైనా చర్యలకు దిగి గుంతలు పొడిచి రోడ్డుని బాగు చేయాలని స్థానిక ఎమ్మెల్యే రామారావుపటేల్ కు అక్కడి ప్రజలు విన్నవిస్తున్నారు.



## ఉత్తం పద్మావతికి శుభాకాంక్షలు

మునగాల డిసెంబర్ 7 (వాయిస్ టుడే ) గత నెల 30వ తారీఖున జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినటువంటి నల్ల మాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి 58 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచిన సందర్భంగా మునగాల మండల నాయకులు హైదరాబాదులో ఉత్తం పద్మావతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, రేపాల ఎంపీటీసీ మోహన్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తంకుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి



మునగాల డిసెంబర్ 7 (వాయిస్ టుడే ) నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి క్యాబినెట్లో హెూం మంత్రిగా స్థానం దక్కిన హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన హుజుర్ నగర్ వాయిస్ టుడే ప్రతినిధి మేకల వెంకట్ నాయుడు



తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు. హుజుర్ నగర్ వాయిస్ టుడే ప్రతినిధి మేకల వెంకట్ నాయుడు

## మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా శుభాకాంక్షలు

హుజుర్ నగర్ (వాయిస్ టుడే ప్రతినిధి ) హుజూర్ నగర్ నియోజకవర్గంలో అత్యంత మెజార్టీతో గెలుపొంది తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు దేశ రక్షణ కోసం సైనికుడు అయ్యాడు ఈనాడు తెలంగాణ రాష్ట్ర 4 కోట్ల ప్రజల రక్షణ కోసం హెూం మంత్రి అయ్యాడని కొనియాడాడు హుజూర్ నగర్ నియోజకవర్గంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పార్టీలో చేరని కాంగ్రెస్ నాయకులపై కక్షలు కట్టి పోలీసులను అడ్డుపెట్టుకునే అక్రమ కేసులు బనాయించిన చరిత్రకు చమర గీతం పాడేందుకు ప్రభుత్వ భూములు దేవాలయ వక్ఫ్ మజీద్ పీర్ల కొట్టాల భూములు ఆక్రమణలు నిరుపేద రైతులు భూములు కోల్పోటం కూడా జరిగింది ఇదేంటి అని ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు నమోదు చేసి



అనేక రకాలుగా హింసించారని ఆ పోలీస్ వ్యవస్థకే అధినాయకుడిలా మారి ఉత్తమ్ హుజూర్ నగర్ రాబోతున్నారని ఇవన్నీ తట్టుకొని ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉత్తమ్ కుమార్ రెడ్డి ని నమ్ముకుని ఆయనతో నడిచి జై కొట్టిన వారికి ఈరోజు నుంచి మంచి రోజులు వచ్చాయని దీనితో పాటు హుజూర్నగర్ లో 10సం.లలో ఆగిపోయిన అభివృద్ధిని ఉత్తంకుమార్ రెడ్డి వల్లే సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 100 పడకల ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అప్గ్రేడ్, డిగ్రీ కాలేజీ పీజీ కాలేజీగా అప్గ్రేడ్, 2500 నివాసాలు పూర్తిచేసి నిరుపేదల సొంతింటి కల నెరవేర్చుట, లిఫ్టుల మరమ్మతులు చేయించి రైతులకు రెండు పంటలకు నీరు అందేలా ఏర్పాటు, ప్రాజెక్టుల పూర్తి అయ్యేలా నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో హెూమ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇలా నియోజకవర్గంలో అభివృద్ధి దోహద పడిన హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు షేక్ సైదా కృతజ్ఞతలు తెలిపారు



## విద్యార్థులకు రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గోప రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు ఇట్టి సందర్భంగా గోప మండల అధ్యక్షులు బత్తిని నిరంజన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తమ గ్రూపు తెలిసి ఉంటే అత్యవసర సమయంలో రక్తదానం చేసే అవకాశం ఉంటుందని అన్నారు, అనంతరం విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు గోప జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ గోప మండల శాఖ అధ్యక్షులు బత్తిని నిరంజన్ ఉపాధ్యక్షులు కైరం రమణ ట్రెజరర్ గుగ్గిళ్ళ రాము సభ్యులు మోసరపు శ్రీధర్ మూసరపు సంతోష్ ఉపాధ్యాయులు రవీందర్ మల్లేశం గంగాజమున శ్రావణ్ శ్రీలత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## రాయికల్‌లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ ల అమలు కు ఆమోదం తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో సంతకం చెయ్యడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్, ఎద్దండి దివాకర్ రెడ్డి,రాకేష్ నాయక్ ఖలీల్, కిరణ్ రెడ్డి, పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన హెూంగార్డ్‌కు ఘనసన్మానం

కరీంనగర్ డిసెంబర్ 07(వాయిస్ టుడే)కరీంనగర్ కమిషనరేట్ లోని హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ ఎ. రఘునాథ్ రెడ్డి, హెచ్.జి. నంబర్ 507 గురువారంనాడు పదవి విరమణ పొందారు. విధుల పట్ల అంకిత భావంతో పోలీస్ శాఖకి సేవలందించి ఎటువంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ పొందినందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించి, పూల మాల వేసి, శాలువాతో సత్కరించారు. పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఐదు వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసిపి (ఏ.ఆర్.) ప్రతాప్, రజనీకాంత్ (ఆర్.ఐ., హెూమ్ గార్డ్స్), ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఫౌండేషన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన పంపరి నరసింహులు అనే వ్యక్తి ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయాన్ని స్థానికులు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి కి సమాచారం అందించగా, వెంటనే స్పందించి ఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిబిపేట మండల వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, జనగామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ ,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సైదుగారి అశోక్ గౌడ్, చిన్న మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ ఆనంద రావు,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి ప్రతాప్ రెడ్డి , పి బుచ్చి రెడ్డి, ఆకుల బాబు, సుదర్శన్, సుశీల, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందించిన ఎస్ ఆర్ ఫౌండేషన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7 (వాయిస్ టుడే) బిబిపేట మండల కేంద్రానికి చెందిన కూతురు లక్మన్ కుమార్తె వివాహం ఉన్నందున వారి ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడముతో వారు ఎస్ ఆర్ ఫౌండేషన్(సుభాష రెడ్డి) వారిని సంప్రదించగా ఎస్సార్ ఫౌండేషన్ వారు స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దేవునిపల్లి శ్రీనివాస్ , జనగామ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ సాయికుమార్ , ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు పాత స్వామి, గణేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 8 డిసెంబరు, 2023

# విద్యార్థులకు పురుగుల అన్నమా ?

## అధికారుల పై మండిపడ్డ అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాదు: ఈ రోజు నిజామాబాదు నగరం లోని బోర్గం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ ఫాయిజాన్‌తో అశ్వస్థత ఇబ్బంది పడ్డ విషయం తెలుసుకొని హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్య నారాయణ.

ఈ సందర్బంగా సూర్యనారాయణ గారు మాట్లాడుతూ విద్యార్థులకి పురుగుల అన్నం పెడుతున్న అధికారులు పట్టించుకోక పోవడం దుర్మార్గం అన్నారు. పేద విద్యార్థుల తల్లి తండ్రులు కూలి నాలి చేసి తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివిపిస్తే ఇదేనా మీరు వారికీ ఇచ్చే వసతులు అని మండిపడ్డారు మధ్యాహ్నం 1గంటలకు జరిగిన సంఘటన తల్లితండ్రుల కి సాయం కాలం 5 వరకు కూడా చెప్పకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు ఇప్పటివరకు DEO గారు రాలేదన్నారు విద్యార్థుల ప్రాణాలు అంటే పట్టింపు లేదా అని అధికారులని అడిగరు విద్యార్థుల మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ లను కోరారు వెంటనే పాఠశాల లో నడిపే ఏజెన్సీ లను రద్దు చేయాలనీ DEO గారికి కోరారు ఆసుపత్రి నుంచి DEO గారికి జాయింట్ కలెక్టర్ తో మాట్లాడారు ఇటువంటి సంఘటనలు పునరవృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఇల్లేందుల ప్రభాకర్, ఇప్పకాయల కిషోర్, హరీష్, పవన్, భాస్కర్, ఆనంద్ వెంట ఉన్నారు.



## రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారణకి పాల్గొన్నా వేల్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు



వాయిస్ టుడే : నిజమాబాద్ జిల్లా వేల్పూర్ మండల్. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకరోత్సవానికి తరలి వెళ్ళిన వేల్పూర్ మండల కాంగ్రెస్పర్టీ నాయకులు.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు భగవాన్ దాస్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆత్మరం. SC సెల్ అధ్యక్షులు ప్రవీణ్. శ్రీనివాస్, నవీన్ అఖిలేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో జీవన్ రెడ్డి మాల్ కు విద్యుత్ సరఫరా నిలిపివేత...



నిజామాబాద్ : రూ.2 కోట్లు విద్యుత్ బకాయిలు ఉండటంతో గతంలో నోటీసులు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసిన అధికారులు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డి ని సెక్రటరియేట్ లో కలిసి పుష్పగుచ్చం అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారంలో నారాయణఖేడ్ నియోజకవర్గం



తడ్కల్ : మండల్ CM ప్రమాణస్వీకర మహోత్సవాములో నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల్ కల్లేరు మండల్ మనూరు మండల్ నాగలిగిద్ద మండల్ తడ్కల్ మండల్ అభిమానులు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకు అంబేద్కర్ పుల్లే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీం ప్రధాన కార్యదర్శి వై పండరి జిల్లా నాయకులు జిట్టే సంజీవులు కాంగ్రెస్ నాయకులు అభిమానులు తరలి వెళ్లరు.

## డిప్యూటీ సీఎం ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నాగిరెడ్డిపేట.. డిసెంబర్ 07.. వాయిస్ టుడే.. : గురువారం డిప్యూటీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన మల్లు బట్టీవిక్రమార్క ను నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకుడు రాంచంద్ర రెడ్డి హైద్రాబాద్ లో డిప్యూటీ సీఎం నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గా నియమితులైన మల్లు బట్టి విక్రమార్క తన చిన్ననాటి స్నేహితుడని అయన పేర్కొన్నారు.. తన స్నేహితుడు డిప్యూటీ సీఎం కావడం తనకు చాలా సంతోషం గా ఉందన్నారు.. అయినావెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా రాజ్యసభ సభ్యులు

# సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 07 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో పాటు కొదురుపాక నీలోజిపల్లి లో రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటి కేక్ కట్ చేశారు కొదురుపాక, నీలోజిపల్లిలో మొక్కలు నాటి కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా జెడ్పిటిసి కత్తేరపాక ఉమ కొండయ్య మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్క నాటి కార్యక్రమాన్ని చేపట్టి ఐదు సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు సంతోష్ కుమార్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు కొనుకటి లచ్చిరెడ్డి ,వైస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, జిల్లా బిఆర్ఎస్ నాయకులు అనుముల భాస్కర్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్ రావు,నాయకులు గుంటి శంకర్, కొండం నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఎప్పటికీ మీతోనే ఉంట : సండ్ర వెంకట వీరయ్య

సత్తుపల్లి వాయిస్ టుడే : అభిమానుల సమావేశంలో సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. 85 ఫంక్షన్ హాల్ లు, హాస్పటల్లు పలు అభివృద్ధి పనులు పూర్తయి ఉన్నాయి. వాటిని త్వరతిగతిన ప్రారంభించే విధంగా చూడాలని కోరుతున్నాను.



నాకు 91,805 ఓట్లు వేసిన వారి పక్షాన నిలబడుతూ ప్రతిపక్ష హొదాను సామర్థవంతంగా నిర్వహిస్తాం. నియోజకవర్గానికి, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాం. ఎవరు ఆందోళన చెందొద్దు. 2500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్లో ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని కోరుకుంటున్న. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వానికి శుభాకాంక్షలు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు సీనియర్ నాయకులకు మంత్రి పదవులు ఇచ్చిన సందర్భంగా వారికి కూడా శు భాకాంక్షలు. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఫోన్ చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. కార్యకర్తలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు. సత్తుపల్లి కేంద్రంగానే పనిచేస్తాను. నిరంతరం సత్తుపల్లి ప్రజలతోనే నా ప్రయాణం కొనసాగుతుంది. అభివృద్ధి చేసిన పనులన్నీ ఎప్పుడు ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయి. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు మేము ఎలా అందించాము కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం కూడా అలాగే అందిస్తుందని ఆశిస్తున్నా. 90 వేల మందికి పైగా నాకు ఓటు వేసారు వాళ్లందరికీ నిరంతరం అందుబాటులోనే ఉంటాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తుపల్లి కేంద్రం గానే పని చేస్తాను. ఎన్నికల్లో నాకు సహకరించిన నాయకులకు కార్యకర్తలు అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా తిప్పర్తి సతీష్

కామారెడ్డి బ్యూరో డిసెంబర్ 7 (వాయిస్ టుడే) అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తిప్పర్తి సతీష్ చారి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథ చారి ఉత్తర్వులు జారీ చేశారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తిప్పర్తి సతీష్ మాట్లాడుతూ,నా నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకి నా యొక్క కృతజ్ఞతలు ఈరోజు నుండి సంఘ బాధ్యతలు చేపడుతూ జాతి కోసం నిరంతరం కష్టపడతానని ఈ సందర్భంగా తెలిపారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం అఖిల భారత విశ్వకర్మ మహాసభ వేదికగా తెలంగాణలో ఉన్న విశ్వకర్మలు అందరూ ఏకమై జాతి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి,రాష్ట్ర కోశాధికారి ఆవంచి మురళి, రాష్ట్ అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస చారి, లీగల్ అడ్వైజర్ భాస్కరా చారి, యువజన నాయకుడు కౌలే అభిషేక్, గౌరవ మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, ఇందిరా, అశ్విని ,తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీవో సమావేశం



నాగిరెడ్డిపేట్.. డిసెంబర్ 07.. వాయిస్ టుడే.. నాగిరెడ్డి పేట్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీవొ శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించాల్సిన పనులపై పలు అంశాలు వివరించారు..

పంచాయతీ కార్యదర్శులు మీ మీ గ్రామ పంచాయతీలలో హౌస్ హోల్డ్ సర్వే ను త్వరగా పూర్తి చేయాలి. అదే విదంగా గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలి వాతావరణం లో మార్పు రావడం వల్ల వర్షాలు పడే సూచనలు ఉన్నందున మీ మీ గ్రామపంచాయతీలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు,బ్లీచింగ్ పౌడర్,లైమ్ స్ప్రెడ్ చేయట,ప్రజలకు అందించే త్రాగునీటి క్లోరినేషన్ చేయాలని సూచనలు చేయడం జరిగింది సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మెట్రోలో సామాన్యునిగా ప్రయాణం



నారాయణఖేడ్ : మెట్రో రైలో సామాన్యునిగా ప్రయాణం చేసిన నారాయణఖేడ్ MLA పట్లోలా సంజీవ్ రెడ్డి CM ప్రమాణసరికరం ముగిసిన తరువాత మెట్రో లో ప్రయాణమైనా MLA సంజీవరెడ్డి వారితో పాటు నారాయణఖేడ్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ పల్లవి పారశురాం, నెహ్రు ముంగీలాల్ తదితరులు ప్రయాణామాయరు.

## సిఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార మహొత్సవంలో పాల్గొన్న నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 07 :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ మహా నగరంలోని ఎల్.బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహొత్సవంలో బోయినపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్ళ కాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం తాము పడ్డ కష్టం నేటితో సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని కోరుకున్నారు. హైదరాబాద్ తరలి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ,జిల్లా నాయకులు ఏనుగుల కనకయ్య, కట్ట లచ్చయ్య, తడగొండ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , నాయకులు ఉన్నారు.

# మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్7)

గత నాలుగు రోజులుగా మిచౌంగ్ తుఫాను వలన ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, AIKMS భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ లు డిమాండ్ చేశాయి.

ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం పండించిన మిర్చి పంట, వరి ధాన్యం, పత్తి పంట నీట మునిగి తీరని నష్టాన్ని మిగిల్చాయన్నారు.

మిర్చి తోటలు మొత్తం నేలకు వరిగి చచ్చిపోతున్నాయన్నారు. కోతకు వచ్చిన వరి ధాన్యం తడిసి మొక్కలు ఎత్తుతున్నాయన్నారు. రైతాంగం కోట్లాది రూపాయలు అప్పులు చేసి వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి సేద్యం చేస్తున్నారన్నారు.

పంట చేతకొచ్చే క్రమంలో తుఫాను రూపంలో అకాల వర్షాలు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నిట్టాయన్నారు. రైతాంగం ఆవేదనతో ఉందన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రంఅందజేస్తున్న సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధులి AIKMS బృందం

గ్రామీణ ప్రాంతంలో రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ గారు, స్పందించి వెంటనే ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వ్యవసాయ శాఖ వారిని ఉద్యానవన శాఖ వారిని అప్రమత్తం చేయాలని కోరారు. అధికార యంత్రాంగాన్ని గ్రామాలలో పంట నష్టం సర్వేలకు పంపించాలని డిమాండ్ చేశారు.

పంట నష్టం అంచనా వేసి మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు, వరి ధాన్యానికి ఎకరానికి 50,000, పత్తి పంటకు ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని , మండలాలలో పంట నష్ట పరిశీలన చేయాలని, అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికార యంత్రాంగం తక్షణమే సహాయక చర్యలు చేపట్టి మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల పేరుతో ఆపిన రైతు బంధు డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లేనియెడల రైతాంగ ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, AIKMS జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్,

సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు ఎట్టి నరసింహారావు, కల్తి వెంకటేశ్వర్లు పోలారం సర్పంచ్ సొరాటక్క, డివిజన్ నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు కొండపానేని సత్యనారాయణ.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్పల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకోని సమస్యలు పరిష్కరించాలని వారిని కోరారు, గత ప్రభుత్వ 34 రోజులు సమ్మె చేస్తే సమ్మెను అంశ వేసి కార్మికుల పొట్ట గొట్టే విధంగా వ్యవహారం చేసిందని మరొకసారి గుర్తు చేశారు, దశాబ్ద కాలం ఏలిన ప్రభుత్వం కార్మికులను ప్రజలను విస్మరించి పాలించిందని అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు,

ప్రధానంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి పిఎఫ్ పిఎస్ఐ సౌకర్యం కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద ఇన్సూరెన్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు, కెసిఆర్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని గుర్తు చేశారు, అలాంటి తప్పిదాలు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్యాయం జరగబోవని అన్ని రంగాల కార్మికులకు న్యాయం జరుగుతున్నదని ఆశిస్తున్నాము,

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు నాయకులు, ఆశన్న,సాయిలు,భోజన్న, విలాస్, గంగాధర్, సులోచన, సాయవ్వ, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్7: సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి ఛాంబర్ నందు ఈ నెల 27 వ తారీఖు నాడు కొత్తగూడెం రీజియన్ నందు గల కార్పొరేట్, కొత్తగూడెం, ఇల్లందు మరియు మణుగూరు ఏరియాలలో సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల నిర్వహణ కొరకు చేయవలసిన ఏర్పాట్ల గురించి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య లక్ష్మీదేవి పల్లి తహశీల్దార్ కేఆర్వికే. ప్రసాద్ తో చర్చించా రు.

ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య లక్ష్మీదేవిపల్లి తహశీల్దార్ కేఆర్వికే.ప్రసాద్ తో కొత్తగూడెం రీజియన్ పరిధిలో యూనియన్ ఎన్నికలు సుజావుగా నిర్వహించేందుకు 24 పోలింగ్ బూతులు, 72 పోలింగ్ బాక్సులు అవసరమని తెలియజేశారు. అందుకు గాను ఎన్నికల నిర్వహణ కొరకు 124 మంది సిబ్బంది( ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ ఆఫీసర్లు) మరియు ఓట్ల లెక్కింపు కొరకు 57 మంది సిబ్బంది ని ( కౌంటింగ్ సుపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు) కేటాయించమని కోరటం జరిగినది.

ఈ కార్యక్రమములో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య తో పాటు ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, లక్ష్మీదేవిపల్లి తహశీల్దార్ కేఆర్వికే. ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు పి.వేణుగోపాల్ రావు, వైవిఎల్ వరప్రసాద్, డిజిఎం(ఐటి) హరిశంకర్, సీనియర్ పిఓ జికే.కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# నేతలందరూ కాంగ్రెస్ వైపు....?

## పలువురు ప్రజా ప్రతినిధులు వెళ్లే యోజన....!



ముధోల్ , వాయిస్ టుడే ప్రతినిధి : ముధోల్ నియోజకవర్గం లోని గత కొద్ది రోజుల కిందట జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధికార బి ఆర్ ఎస్ పార్టీ ఘోరపరాజయాన్ని నియోజకవర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా మూటగట్టు కోవడంతో సర్పంచులు ప్రజాప్రతినిధులు పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది పలువురు సర్పంచులు బహిరంగంగానే తమ ఆవేదనను వెలగకుతున్నారు అధికార పార్టీలో. ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తమ గ్రామ పంచాయతీ లో చేసినప్పటికీ దానికి సంబంధించిన బిల్లులు రాక అప్పులో కూరుకు పోయామని. ఇప్పుడు తమ పరిస్థితి ఎవరికి చెప్పుకోలేక పార్టీ మారే యోచనలో ఉన్నట్టు తెలుస్తుంది.పలువురు ప్రజాప్రతినిధులు సర్పంచులు . రహస్య మంతనాలు జరిపి కాంగ్రెస్ వైపు వెళ్లే యోజనలో ఉన్నట్టు సమాచారం దీంతో నియోజకవర్గంలో బలమైన పార్టీగా ఉన్న టిఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యే వైఫల్యంతో టిఆర్ఎస్ పార్టీ ఖాళి కాబోతున్న సాంకేతాలు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా హస్తంగాలి వీస్తున్నందున ఆ వైపు వెళ్లి తమ గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసుకునే యోజనలో ఉన్నట్టు పలువురు సర్పంచులు తెలిపారు. పలువురు ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు కూడా కాంగ్రెస్ వైపు వెళ్లే వచ్చినంలో ఉన్నట్టు అధికారిక సమాచారం దీంతో ముధోల్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ ఖాళీ కాబోతుంది. ఇలాంటి సమయంలో క్యాదర్ను కాపాడుకునే పనిలో స్థానిక ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఉంటారని అనుకుంటే ప్రస్తుతం ఓటమితో హైదరాబాద్ వేశారు దీంతో ఇక్కడున్న నేతలు ప్రజాప్రతినిధులు తలలు పట్టుకునే పరిస్థితి.

## పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారోత్సవంతో

# చిగురుమామిడి కాంగ్రెస్ సంబరాలు



చిగురుమామిడి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి తోపాటు హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ మంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచపేల్చి స్వీట్ పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

అనంతరం కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల పైన తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రికి ఈ ప్రాంత ప్రజల కొరకు నిరంతరం పనిచేసే జననేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. చిగురు మామిడి మండలంలో అన్ని గ్రామాల పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని అందించేందుకు ముందుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షులు ఓరుగంటి భారతీదేవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, సుందరగిరి గ్రామ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ ,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ బోయినీ వేణు గోపాల్, వడియాల సంతోష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్, ఎలగందుల లక్ష్మణ్, వడియాల సుధాకర్ రెడ్డి, కొండపురం గ్రామ అధ్యక్షుడు పూతరేణి రాజు, యూత్ గ్రామ అధ్యక్షుడు వర్కోల్ శివకుమార్, కవంపల్లి సంజీవ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అందరికీ న్యాయం జరగాలి

దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 7, తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు శుభాకాంక్షలు తెలిపారు గురువారం దుబ్బాక పట్టణంలో ఆయనని మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బానిస సంకెల నుంచి లభించింది అనే విధంగా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు.

## దుబ్బాకలో పర్యటించి పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి )డిసెంబర్ 7, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటించారు పలు వివాహం వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వెంట రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి పలువురు ఉన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

ముస్తాబాద్, డిసెంబర్ 7, వాయిస్ టుడే ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఘనవిజయం సాధించడంతోపాటు, గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా విజయోత్సవ సంబరాలు జరిపారు. టపాకాయలు కాలుస్తూ , నాయకులు కార్యకర్తలు డీజే సౌండ్స్ తో డాన్సులు చేస్తూ కొత్త బస్టాండ్ ప్రాంతం నుండి, తెలంగాణ తల్లి విగ్రహం ,రాజీవ్ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీతో తమ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సంబరాలలో మండల కాంగ్రెస్ నాయకులు , యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలి

కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేలా అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ అధికారులను కోరారు. కొత్తగూడెం చుంచుపల్లి మండలంలోని రామవరం చిట్టి రామవరం, గోధుమ వాగు, వాగుఒడ్డు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. వర్షాలతో నీటమునిగిన వరి పంటను, ఆరబోసిన ధాన్యం కుప్పలను, పడిపోయిన ఇంటిని, పాడైన మిర్చి పంటలను కౌన్సిలర్ శ్రీనివాస్ రైతులు లతో కలిసి పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులైన అనూష ,మమత కు పాడైన పంటలను చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంట నీటమునిగేసరికి రైతులు విలపిస్తున్నారని, అప్పుల్లో వున్న రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారైయిందన్నారు. అధికారులు తక్షణమే దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అమ్ములు, రంగమ్మ, సక్రా, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

# సైనికుల సేవలు అమూల్యమైనవి : జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా


(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్7)

దేశ ప్రజల సంరక్షణలో సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఫ్లాగ్ డేని పురస్కరించుకుని సైనుకులకు శుభాకాంక్షలు తెలిపారు.

గురువారం మాజీ సైనికులు ఐడిఓసి ఐడివోసీలోని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1949 సంవత్సరం నుండి దేశాన్ని కాపాడేందుకు వీరమరణం పొందిన మరియు పోరాటాన్ని కొనసాగించిన అమరవీరులు మరియు విధి నిర్వహణలో సిబ్బంది ఉన్న గౌరవించటానికి డిసెంబర్ 7వ తేదీని దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవంగా పాటిస్తున్నామని చెప్పారు. సైనికులు దేశం యొక్క గొప్ప ఆస్తులలో ఒకరని వారి సేవలకు సెల్యూట్ అన్నారు. సైనికులు దేశ సంరక్షకులని ప్రజలను కాపాడటానికి తమ ప్రాణాలను సైతం తృణప్రాయం చేస్తారని చెప్పారు. సైనికులు తమ జీవితంలో ఎన్నో త్యాగాలు చేశారని, మాతృభూమి సేవలో తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులకు మనం ఎప్పటికీ రుణపడి ఉండాలని చెప్పారు.

విధులు నిర్వహణలో త్యాగంలో కీలక పాత్ర పోషించిన వారి కుటుంబాల పట్ల కూడా మన అభిమానాన్ని చాటుకోవడం మన కర్తవ్యమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.



## జియో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్.. ఓటీటీ సదుపాయంతో



ఇన్నాళ్లు డేటా, అపరిమిత కాల్స్‌కు మాత్రమే పరిమితమైన జియో ఇప్పుడు ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌నూ తీసుకొస్తోంది. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్, హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో కూడిన అనేక ప్లాన్లను యూజర్లకు పరిచయం చేసింది. తాజాగా మరో రెండు ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లతో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్ ప్రవేశపెట్టింది. 84 రోజుల వ్యాలిడిటీ, ఓటీటీ సదుపాయంతో ఈ ప్లాన్ తీసుకొచ్చింది.

జియో తీసుకొచ్చిన కొత్త ప్రీపెయిడ్ ప్లాన్ రూ.909తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల పాటూ రోజుకి 2 జీబీ డేటా పొందొచ్చు. అంటే 84 రోజులకు గానూ మొత్తం 168 జీబీ వినియోగించుకోవచ్చు. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్‌కు సోనీలివ్, జీ5 ఓటీటీ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. దీంతో పాటు జియో సినిమా, జియో టీవీ, జియో క్లౌడ్ యాక్సెస్ కూడా పొందొచ్చు. నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్‌తో జియో రూ.1,099, రూ.1,499 రెండు ప్రీపెయిడ్ ప్లాన్లను తీసుకొచ్చింది. జియో రూ.1,099 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే.. 84 రోజులు వ్యాలిడిటీతో రోజుకు 2జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు పొందొచ్చు. 84 రోజుల వ్యాలిడిటీతో తీసుకొచ్చిన రూ.1,499 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే రోజుకు 3జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్‌తో వచ్చే ఈ రెండు ప్లాన్లతో జియో యాప్స్ కాంప్లిమెంటరీ సబ్‌స్క్రిప్షన్ కూడా అందిస్తోంది. ఇక, అమెజాన్ ప్రైమ్ వీడియో సబ్‌స్క్రిప్షన్ కోసం రూ.3,227 రీఛార్జ్ ప్లాన్ తీసుకొచ్చింది. ఏడాది కాల పరిమితితో వచ్చే ఈ ప్లాన్‌తో మొత్తం 730 జీబీ డేటా లభిస్తుంది.

## హెచ్‌డీఎఫ్ బ్యాంక్‌తో టాటా మోటార్స్ ఒప్పందం




టాటా మోటార్స్ తన వాణిజ్య వాహన వినియోగదారుల కోసం డిజిటల్ ఫైనాన్సింగ్ సొల్యూషన్స్‌ను అందించడానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు గురువారం తెలిపింది. ఈ మేరకు రెండు సంస్థలు అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయని టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ భాగస్వామ్యం కింద టాటా మోటార్స్ కస్టమర్స్ ఇప్పుడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వెహికల్ ఫైనాన్సింగ్ సొల్యూషన్స్‌ను.. టాటా మోటార్స్ ఆన్‌లైన్ సేల్స్ ప్లాట్‌ఫాం, టాటా ఇ-గురు మొబైల్ అప్లికేషన్ ద్వారా సులువుగా యాక్సెస్ చేయొచ్చు. బస్సులు, ట్రక్కులు, చిన్న వాణిజ్య వాహనాలతో సహా టాటా మోటార్స్ అందించే అన్ని వాణిజ్య వాహనాలకు ఫైనాన్స్ సదుపాయం ఉంటుందని టాటా మోటార్స్ ప్రతినిధి తెలిపారు.

## చక్కెర ధరల అదుపునకు కేంద్రం కీలక నిర్ణయం




దిల్లీ: దేశంలో పెరుగుతున్న చక్కెర ధరలను అదుపు చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం వినియోగించకుండా కేంద్రం నిలువరించింది. ఈ మేరకు చక్కెర మిల్లులు, డిస్టిలరీలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశీయ అవసరాలకు తగినంత చక్కెరను అందుబాటులో ఉంచడంతో పాటు ధరలను పెరగకుండా చూడాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ చక్కెర మిల్లులకు, డిస్టిలరీలకు గురువారం లేఖ రాసింది.

చెరకు ప్రధానంగా పండించే రాష్ట్రాల్లో ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడంతో దిగుబడి తగ్గింది. దీంతో చక్కెర ధరలకు రెక్కలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా చక్కెరను అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశంతో తాజా నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఇథనాల్ తయారీకి చెరకు రసాన్ని, సుగర్ సిరప్ వాడకాన్ని నిలిపివేయాలని తన ఆదేశాల్లో పేర్కొంది. అయితే, బి-హెవీ మొలాసిస్‌కు మినహాయింపు ఇచ్చింది. అయితే ఆయిల్ మార్కెట్ కంపెనీలకు బి-హెవీ మొలాసిస్ నుంచి తీసిన ఇథనాల్ సప్లయ్ కొనసాగుతుందని కేంద్రం స్పష్టంచేసింది.

## యూట్యూబ్‌లో ఇక గేమ్స్.. వీరికి మాత్రమే!

ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ వేదిక యూట్యూబ్ తాజాగా గేమింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. తన ఫ్లాట్‌ఫామ్ ద్వారా గేమ్స్ ఆడే సదుపాయాన్ని తీసుకొచ్చింది. ఆండ్రాయిడ్, ఐఫోన్‌లోని యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది. '%ఉశ్రీఖుఎశ్రీవం%' పేరిట తీసుకొచ్చిన ఈ ఫీచర్‌ను ప్రీమియం చందాదారులు డౌన్‌లోడ్‌లు లేకుండానే వినియోగించవచ్చు.

ఆండ్రాయిడ్, ఐఫోన్ యూట్యూబ్ యాప్ ద్వారా దాదాపు 37 పాపులర్ గేమ్స్‌ని ఆడొచ్చు. యాంగ్రీ బర్డ్స్ షోడౌన్, కానన్ బాల్స్ త్రీడి వంటి యాక్షన్ గేమ్‌లు, డైలీ క్రాస్‌వర్డ్ వంటి పజిల్ గేమ్‌లు ఇందులో ఉన్నాయి. ఈ ఫీచర్ వచ్చే ఏడాది మార్చి 28 వరకు అందుబాటులో ఉంటుందని తెలుస్తోంది. యూట్యూబ్ యాప్‌లోని హోమ్‌పేజీని కిందకు స్క్రోల్ చేయగానే కనిపించే ప్లేయబుల్స్ షెల్ఫ్ ఆప్షన్ ఎనేబల్ చేసుకొని ఈ గేమ్స్ ఆడొచ్చు. మీ ప్రొఫైల్ ఐకాన్‌ని ట్యాప్ చేసి కిందకు స్క్రోల్ చేసి '%శీబతీ ాతీవఎఱబఎ ఎవఅవటఱం%' ట్యాప్ చేసి '%ఱతీఎ వఞజూవతీఱఎవఞఖశ్రీ అవష టమ్ఘబతీవం%' ఆప్షన్ ట్యాప్ చేసి ఈ ఫీచర్ యాక్సెస్ చేయొచ్చు.




# 8 ఏళ్లలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: నిర్మలా సీతారామన్

దిల్లీ: భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అదే సమయంలో ఇతర ఆర్థిక వ్యవస్థల వృద్ధి క్షీణిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో భారత్ ఎనిమిదేళ్లలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని వెల్లడించారు. రాజ్యసభలో మాట్లాడుతూ గురువారం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

దాదాపు అన్ని అభివృద్ధి చెందిన దేశాల తయారీ రంగ కార్యకలాపాల్లో క్షీణత నమోదవుతోందని సీతారామన్ అన్నారు. అమెరికా, యూరో జోన్, కెనడా, ఆస్ట్రేలియా, చైనా తదితర దేశాల ఆర్థిక వృద్ధి నెమ్మదిస్తోందని తెలిపారు. కేవలం భారత్ మాత్రమే వేగవంతమైన వృద్ధిని నమోదు చేయగలుగుతోందని వెల్లడించారు. దేశ ఆర్థిక స్థితిగతులపై పార్లమెంటులో చర్చ సందర్భంగా ఆమె మాట్లాడారు.

ప్రపంచంలో మూడు, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన జపాన్, జర్మనీల వృద్ధి సైతం నెమ్మదించిందని సీతారామన్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు సైతం అదే బాటలో పయనిస్తున్నాయన్నారు. వీటితో పోలిస్తే భారత్ 7 శాతం వృద్ధి రేటును నమోదు చేయడం చాలా ప్రాధాన్యంతో కూడుకొన్న విషయమని వ్యాఖ్యానించారు. దాదాపు అన్ని రంగాలు.. ముఖ్యంగా తయారీ రంగం గణనీయ వృద్ధిని నమోదు చేస్తోందన్నారు.

మేకిన్ ఇండియా సహా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ ఇతర పథకాల వల్లే తయారీ



రంగం దేశ జీడీపీకి గణనీయ వాటా సమకూర్చగలుగుతోందని సీతారామన్ తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 13.9 శాతం వాటా ఈ ఒక్క రంగానిదేనన్నారు. ప్రపంచంలో అత్యధిక దేశాలు ఎంచుకుంటున్న రెండో తయారీ గమ్యస్థానంగా భారత్ ఉందన్నారు. ఎగుమతులు సైతం పుంజుకుంటున్నాయన్నారు. అమెరికా స్టోర్లలో మేకిన్ ఇండియా ఉత్పత్తులు లభ్యమవుతున్నాయని తెలిపారు.

### బడ్జెట్‌లో 'అద్భుతాలు' ఉండకపోవచ్చు: నిర్మల సీతారామన్

దిల్లీ: సార్వత్రిక సమరానికి సెమీ ఫైనల్స్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయి. ఇక 2024 లోక్‌సభ ఎన్నికలకు ఉన్నది ఆరు నెలలు మాత్రమే. వరుసగా మూడోసారి అధికారం చేపట్టాలని చూస్తున్న మోదీ సర్కారు.. ఎన్నికలకు ముందు జనాకర్షక పథకాలు, తాయిలాలు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు బడ్జెట్‌లో కీలక ప్రకటనలు చేస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అలాంటి 'అద్భుత ప్రకటనలు' ఏవీ ఉండకపోవచ్చని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ ఎకనమిక్ పాలసీ ఫోరమ్ సదస్సులో నిర్మలా సీతారామన్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయం కావడంతో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టేది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమేనని, ప్రభుత్వ ఖర్చుల కోసం మాత్రమే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నామని చెప్పారు. కాబట్టి ఈ సారి బడ్జెట్‌లో అద్భుతమైన ప్రకటనలు ఉండకపోవచ్చని ఆర్థిక మంత్రి చెప్పారు. కీలక ప్రకటనల కోసం కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రవేశపెట్టే బడ్జెట్ వరకు వేచి చూడాలన్నారు. సాధారణంగా ఏటా ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతుంటుంది. 2024 వేసవిలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. బ్రిటీష్ కాలం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

## పేటీఎం షేరు ఢమాల్.. కారణం ఇదే!

ముంబయి: ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ 'పేటీఎం' మాతృసంస్థ 'వన్97 కమ్యూనికేషన్స్' షేరు విలువ భారీగా పతనమైంది. గురువారం ఇంట్రాడేలో 20 శాతం నష్టపోయి బీఎస్‌ఈలో రూ.650.45 దగ్గర 'లోయర్ సర్క్యూట్'ను తాకింది. కంపెనీ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయిన తర్వాత ఒకరోజులో నమోదైన అత్యధిక నష్టం ఇదే. చివరకు 18.69% (రూ.152) నష్టపోయి రూ.661.30 దగ్గర ముగిసింది.

రూ.50 వేల్లోపు ఉండే వ్యక్తిగత రుణాల జారీని తగ్గించుకుంటామని కంపెనీ బుధవారం ప్రకటించింది. కేవలం పెద్ద టికెట్ రుణాలపైనే దృష్టి సారిస్తామని తెలిపింది. 'ఇప్పుడు కొనండి.. తర్వాత చెల్లించండి' వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరిస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే షేరు విలువ కుంగినట్లు తెలుస్తోంది.

వ్యక్తిగత రుణాల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల నిబంధనలను కఠినతరం చేసిన విషయం తెలిసిందే. హామీలేని వ్యక్తిగత రుణాలకు రిస్క్ వెయిట్‌ను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఈ నేపథ్యంలోనే రిటైల్ రుణాల జారీని తగ్గించాలని పేటీఎం నిర్ణయించింది.

చిన్న రుణాల జారీని తగ్గించాలనే నిర్ణయం వల్ల పోస్ట్-




పెయిడ్ ప్రోడక్ట్ ద్వారా పేటీఎం అందిస్తున్న లోన్ల సంఖ్య పడిపోయే అవకాశం ఉందని అనలిస్ట్‌లతో జరిగిన సమావేశంలో కంపెనీ సీఓఓ, అధ్యక్షుడు భవీష్ గుప్తా బుధవారం తెలిపారు. అయితే, దీనివల్ల రెవెన్యూ వృద్ధిపై మాత్రం పెద్ద ప్రతికూల ప్రభావం ఉండదని పేర్కొన్నారు.

ప్రతినెలా పేటీఎం సగటున 3.5-4 లక్షల కొత్త పోస్ట్-పెయిడ్ కస్టమర్లను చేర్చుకుంటోంది. దీంట్లో 70 శాతం మంది రూ.50 వేల్లోపు తీసుకుంటున్నవారే. తాజా నిర్ణయం వల్ల కొత్తగా రుణం తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పడిపోయే అవకాశముందని గుప్తా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తమ దగ్గర రుణాలు పొందుతున్న వారిలో 60 శాతం మంది పాత కస్టమర్లేనని వెల్లడించారు.

## వివో కేసులో ఈడీ దూకుడు.. తొలి ఛార్జిషీటు దాఖలు

దిల్లీ: చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ కంపెనీ వివో అనుబంధ సంస్థ వివో ఇండియాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటును దాఖలు చేసింది. వివోతో పాటు ఇతరులపై వచ్చిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈ సంస్థ దర్యాప్తు చేస్తోంది. దీనిలో భాగంగా తొలి ఛార్జిషీటును బుధవారం ప్రత్యేక కోర్టులో వేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద వివో ఇండియాపై అభియోగాలు మోపింది.

మనీలాండరింగ్ ఆరోపణలపై గతేడాది జులైలో వివో కార్యాలయాలు సహా సంబంధిత వ్యక్తుల నివాసాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా మనీలాండరింగ్ రాకెట్‌ను కనుగొంది. దేశంలో పన్ను ఎగవేత కోసం రూ.62,476 కోట్లను భారత్ నుంచి చైనాకు అక్రమంగా ఈ సంస్థ బదిలీ చేసినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో లావా ఇంటర్నేషనల్ ఎండీ హరి ఓం రాయ్‌తోపాటు చైనాకు చెందిన గ్వాంగ్వెన్ అలియాస్ ఆండ్రూ కువాంగ్, ఛార్టర్డ్ అకౌంటెంట్లు నితిన్ గార్గ్, రజన్ మాలిక్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే కుట్రగా నాటి రిమాండ్ రిపోర్ట్‌లో ఈడీ





పేర్కొంది.

వివో మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన లావా ఎండీ ఇటీవల కోర్టుకు తన వాంగ్మూలం ఇచ్చారు. పదేళ్ల క్రితం వివో ఇండియాతో కలిసి ఓ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయాలనుకున్నామని, అంతకుమించి తనకు చైనా కంపెనీతో గానీ, ఆ సంస్థ ప్రతినిధులతో గానీ 2014 నుంచి తనకు సంబంధం లేదని తెలిపారు. ఆ సంస్థ జరిపిన కుట్రపూరిత లావాదేవీలతో తన క్లయింట్‌కు సంబంధం లేదని లావా ఎండీ తరఫు లాయర్ కోర్టులో వాదించారు. వివో సంస్థపై దిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ దర్యాప్తు చేపడుతోంది.

## గూగుల్ జెమిని వచ్చేసింది.. ప్రత్యేకతలివే

కృత్రిమ మేధ రంగంలో గూగుల్ కొత్త అంకానికి తెరలేపింది. గూగుల్ జెమిని పేరుతో అత్యంత అడ్వాన్స్‌డ్ వెర్షన్ ఏఐ మోడల్‌ను ప్రపంచానికి పరిచయం చేసింది. ఇది టెక్ట్స్, ఫొటో, ఆడియో, వీడియో, కోడింగ్ వంటి వివిధ రకాల సమాచారాన్ని 90 శాతం కచ్చితత్వంతో యూజర్లకు అందిస్తుందని తెలిపింది. జెమిని 1.0 వెర్షన్‌ను మూడు వేరియంట్లలో తీసుకొచ్చారు. జెమిని అల్ట్రా, జెమిని ప్రో, జెమిని నానో. ఇది డేటా సెంటర్ల నుంచి మొబైల్ డివైజ్‌ల వరకు అన్నింటిలో పనిచేస్తుందని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తెలిపారు.

**జెమిని ప్రత్యేకతలు:** శాస్త్రీయ పరిశోధనలకు సంబంధించిన పరిశోధన పత్రాల్లో గ్రాఫ్‌లు, గణాంకాలను రూపొందించగలదు. విద్యార్థుల హోంవర్క్‌లో సాయపడుతుంది. ఉదాహరణకు మ్యాథ్స్ హోంవర్క్‌ను ఫొటో తీసి జెమినిలో అప్‌లోడ్ చేస్తే.. దానికి కచ్చితమైన సమాధానం ఇస్తుంది. దీనికి సంబంధించిన వీడియోను గూగుల్ షేర్ చేసింది. దాంతోపాటు ప్రోగ్రామింగ్




లాంగ్వేజ్‌లను రాయడంతో పాటు యూజర్లకు సులభమైన పద్ధతిలో వివరిస్తుంది. జెమిని ప్రస్తుతం ఆంగ్ల భాషలో మాత్రమే అందుబాటులో ఉంది. భవిష్యత్తులో ప్రపంచంలోని అన్ని భాషల్లో పరిచయం చేస్తామని గూగుల్ తెలిపింది. గూగుల్ సెర్చ్ ఇంజిన్, క్రోమ్ బ్రౌజర్ సహా ఇతర గూగుల్ సర్వీసుల్లో జెమిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు సుందర్ పిచాయ్ చెప్పారు.

**జెమిని నానో:** ఇది జెమిని ఏఐ మోడల్ లైట్ వెర్షన్. మొబైల్ డివైజ్‌ల కోసం దీనిని డిజైన్ చేసినట్లు గూగుల్ చెబుతోంది. గూగుల్ పిక్సెల్ 8 ఫోన్‌తోపాటు ఆండ్రాయిడ్ 14 వెర్షన్‌లో డిసెంబరు 13 నుంచి యూజర్లకు అందుబాటులోకి రానుంది. ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేస్తుంది. చాట్/మెసేజింగ్ యాప్‌లలో ఇతరుల మెసేజ్‌లకు యూజర్ రిప్లై ఇచ్చేందుకు కావాల్సిన సమాచారాన్ని ముందుగానే సూచిస్తుంది.

**జెమిని ప్రో:** ప్రస్తుతం వినియోగంలో ఉన్న గూగుల్ బార్డ్ ఏఐకు ఇది అడ్వాన్స్‌డ్ వెర్షన్. కచ్చితత్వంతో వేగవంతమైన ఫలితాలు ఇస్తుందని గూగుల్ చెబుతోంది. డెవలపర్స్, గూగుల్ ప్రొడక్ట్స్ కమర్షియల్ యూజర్లకు డిసెంబరు 13 నుంచి జెమిని ఏపీఐ, గూగుల్ జనరేటివ్ ఏఐ స్టూడియో, వెర్టెక్స్ ఏఐ, గూగుల్ క్లౌడ్ ద్వారా అందుబాటులో ఉంటుంది.

**జెమిని అల్ట్రా:** ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లోనే శక్తివంతమైన వెర్షన్ ఇదేనని గూగుల్ చెబుతోంది. డేటా సెంటర్లు, కార్పొరేట్ సంస్థల వ్యాపార అవసరాల నిమిత్తం దీనిని ఉపయోగించవచ్చని తెలిపింది. పైథాన్, జావా, సీ++, గో వంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లను అర్థం చేసుకుని సులభతర విధానంలో వివరించగలదని గూగుల్ తెలిపింది. 2024లో దీనిని యూజర్లకు అందుబాటులోకి తీసుకురానున్నారు.




## వాటి బాటలోనే హ్యుందాయ్.. జనవరి నుంచి వాహన ధరలు పెంపు

దిల్లీ: ప్రముఖ కార్ల కంపెనీ హ్యుందాయ్ మోటార్ ఇండియా సైతం వాహన ధరల్ని పెంపును గురువారం ప్రకటించింది. జనవరి1 నుంచి అన్ని మోడళ్ల ధరలు పెంచుతున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకి, హోండా , ఆడి.. కంపెనీలు వచ్చే ఏడాది జనవరి నుంచి కార్ల ధరల్ని పెంచనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ జాబితాలో హ్యుందాయ్ చేరింది.

ముడి సరకు ధరలు పెరగటంతో ఉత్పత్తి వ్యయంపై ప్రభావం చూపుతోందని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ కారణంతో తప్పనిసరి పరిస్థితుల్లో వాహన ధరల్ని పెంచుతున్నట్లు హ్యుందాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో పెరిగిన వ్యయంలోని కొంత భారం కస్టమర్లపై పడిందని తెలిపింది. గ్రాండ్ ఐ10 NIOS, ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ IONIQ5 వంటి తదితర మోడళ్లను హ్యుందాయ్ దేశంలో విక్రయిస్తోంది. వచ్చే ఏడాదిలో ధరలు పెంపుదలను ప్రకటించినప్పటికీ ఎంతమొత్తం పెంచనుందనే విషయాన్ని మాత్రం కంపెనీ వెల్లడించలేదు.

## ఏడు రోజుల ర్యాలీకి బ్రేక్.. నిఫ్టీ ఏ 20,900

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిశాయి. దీంతో ఏడు రోజుల వరుస ర్యాలీకి బ్రేక్ పడింది. రోజంతా సూచీలు నష్టాల్లోనే కొనసాగాయి. గతకొన్ని రోజుల భారీ లాభాల నేపథ్యంలో కీలక స్టాక్స్‌లో కొంత లాభాల స్వీకరణ కనిపించింది. మరోవైపు శుక్రవారం ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు కొంత అప్రమత్తంగా వ్యవహరించినట్లు స్పష్టమవుతోంది.

ఉదయం సెన్సెక్స్ 69,694.15 దగ్గర నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 69,320.53 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 132.04 పాయింట్ల నష్టంతో 69,521.69 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 20,932.40 దగ్గర ప్రారంభమై, చివరకు 36.55 పాయింట్లు నష్టపోయి 20,901.15 వద్ద ముగిసింది.



# ఈవీఎంలను గోదాం నిర్మాణానికి అందజేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్7: ఈవిఎం అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరమ్మత్తులు నిర్వహణకు, అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. గోదాం చుట్టుపక్కల ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సందర్భంగా గోదాములో ఉన్న ఈవిఎం మెటీరియల్ పరిశీలించి పటిష్ట పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్ అండ్ బి ఈ ఈ భీంలా, ఆర్డిఓ శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, డి ఈ నాగేశ్వరరావు, ఎన్నికల విభాగం డిటి రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తడ్కల్. మండల్ నారాయణాఖేడ్ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తాం. సంగప సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ MLAగా ఎన్నిక్కేనా పట్లోలా సంజీవరెడ్డికి BJP అభ్యర్థి జెనవాడే సంగప శుభాకాంక్షలు తెలిపారు ప్రజలతిర్పును శీరస వహిస్తాంమానరు ఖేడ్‌లోని BJP ఆఫీస్‌లో సమావేశామాయరు ఓటమికి గలకరణాలను విశేసించు కుటమణి పెర్గోన్నారు ఓటమితో తము కుంగిపోలేదని నారాయణాఖేడ్ నియోజకవర్గం లో నిర్మాణత్మకమేన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని అన్నారు.






## లైంగిక వేదింపులు పై విద్యార్థులకు అవగాహన సందస్సు

మహబూబ్ నగర్ జిల్లా ( వాయిస్ టుడే) జడ్చర్ల: నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం" – గురించి అవగాహనను కలిగించడానికి, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆదేశానుసారము సమావేశం ఏర్పాటు చేయడమైనది.. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ గారు పోష్ యాక్ట్ గురించి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు ఉంటే లిఖితపూర్వకంగా అంతర్గత ఫిర్యాదు కమిటీకి ఫిర్యాదు చేయవలసిందిగా తెలిపారు. ఈ సమావేశంలో 1,2,3,4, యూనిట్ల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నందకిషోర్, డాక్టర్ సదాశివయ్య, ఎన్. సుభాషిని మరియు డాక్టర్ ఆర్. రమాదేవి, ఐసిసి కన్వీనర్ డాక్టర్ కే. మంజుల మరియు అధ్యాపకులు డాక్టర్ నరసింహారావు నీరజ, సుభాషిని, విజయ్ కుమార్, బీరయ్య విజయలక్ష్మి అధ్యాపకేతరులు సూపరిండెంట్ రవి శ్రీనివాస్, చిన్నమ్మ, మణెమ్మ మొదలగువారు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..




# ఆ డైలాగ్‌తో పడిపోయా!

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయొలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

# డిసెంబర్ 29 విడుదల




వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్ కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' అన్నది ట్యాగ్ లైన్. ఇప్పటి వరకు విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌లో హీరో పాత్ర తీరు తెన్నులు, డెవిల్ పాత్రలో తను ఒదిగిపోయిన విధానం, లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే హీరోయిన్ సంయుక్తా మీనన్ లుక్ కి కూడా. ఇప్పటి వరకు కళ్యాణ్ రామ్ చేయనటువంటి జోనర్ మూవీ ఇది. దీంతో సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. డిసెంబర్ 29న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు!!

# మార్పు దేనితో సాధ్యమంటే..!



ఇటీవల ఖుషి సినిమాతో అలరించిన సమంత సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చారు. మయోసైటిస్ వ్యాధితో బాధపుడుతున్న ఆమె విదేశాల్లో చికిత్స తీసుకుని ప్రస్తుతం రిలాక్స్ మోడ్‌లో ఉన్నారు. కుదిరినప్పుడు ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్తున్నారు. తాజాగా ఆమె చిన్న పిల్లల స్కూల్‌లో దర్శనమిచ్చింది. వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. ఈ విషయాన్ని ఆమె తన ఇనస్టాగ్రామ్‌లో పంచుకున్నారు. జూబ్లీహిల్స్‌లోనే ఓ ప్రీ స్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్‌లో సామ్ పాల్గొన్నారు. దానికి సంబంధిత ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ౖరీఒకక పుస్తకం, ఒక పెన్ను, ఒక పిల్లాడు, ఒక టీచర్ మాత్రమే ఈ ప్రపంచాన్ని మార్చగలరు' అని పోస్ట్ చేసింది. ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.



# కేరళలో 'గుంటూరు కారం'

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'గుంటూరు కారం' చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'ధమ్ మసాలా' సంగీత ప్రియులను ఆకట్టుకుంది. దీంతో రెండో గీతంపై ఆసక్తినెలకొంది. ఈ పాటను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇదిలా వుండగా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం కేరళలోని సుందరమైన లొకేషన్లలో ఓ రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ అనంతరం చిత్రబృందం హైదరాబాద్‌లో మరో కీలక షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది.



# ఆత్మలు నిజంగా హాని చేస్తాయా?

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటిస్తున్న చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' ఉపశీర్షిక. సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని యశ్వంత్ దగ్గుమాటి నిర్మిస్తున్నారు. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. 'మరణం అనేది నిజంగా అంతమా? మరణించిన తర్వాత ఏం జరుగుతుందో ఎవరైనా చెప్పగలరా? ఆత్మలు నిజంగా హాని చేస్తాయా? అంటూ అవసరాల శ్రీనివాస్ సంధించే ప్రశ్నలతో ట్రైలర్ ఆసక్తికరంగా మొదలైంది. చాలా కాలం ఖాళీగా ఉన్న ఓ పాత ఇంటిలోకి హీరో శ్రీరామ్ కుటుంబం రావడం, అక్కడ వారికి అనుకోని సంఘటనలు ఎదురుకావడం ఉత్కంఠను పంచింది. 'మీ కుటుంబాన్ని వేధిస్తున్నది ఒక్క ఆత్మ కాదు' అనే డైలాగ్ మరింత ఉత్కంఠను రేకెత్తించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఆకట్టుకున్నాయి. యథార్థ సంఘటనల స్ఫూర్తితో మూడు కాల వ్యవధుల్లో ఈ సినిమాను తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సతీష్ మనోహర్, సంగీతం: కృష్ణసౌరభ్ సూరంపల్లి, కథ: సాయికిరణ్ దైదా, కవి సిద్ధార్థ.